0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారము

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 278 విశాఖపట్నం, 22 ఆగస్టు 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

తెలుగు వారికోసం ఎంపి ల్యాడ్స్ నిధులతో వారణాశిలో బ్యాటరీ కార్లను అందించిన జివిఎల్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వారణాసిలోని శ్రీ కాశీ విశ్వనాథ్ మందిర్‌లో వృద్ధులైన యాత్రీకులు, మహిళలు, దివ్యాంగులు, కాలి నడకన అలయానికి చేరుకోలేని వారి సౌకర్యార్థం తన ఎంపీ లాడ్స్ నిధుల నుండి బిజెపి రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహా రావు బ్యాటరీతో నడుపబడే గోల్ఫ్ కార్ట్‌లను అందజేశారు. సోమవారం ఉదయం వీటిని ఆయన శ్రీ కాశీ విశ్వనాథ స్వామి వారి దేవస్థానమున కు అందజేశారు. వారణాసి మేయర్ అశోక్ తివారీ, మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ సీనియర్ అధికారులు, తెలుగు ఆత్మల ప్రతినిధులు వంటి ప్రముఖులు పాల్గొన్న ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం వారణాసి జిల్లా మేజిస్ట్రేట్ ఎస్.రాజలింగం IAS, వారణాసి చీఫ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ హిమాన్షు నాగపాల్ IAS తదితరుల ఆధ్వర్యంలో జరిగింది.

దీనిపై జీవీఎల్ మాట్లాడుతూ భక్తుల సౌకర్యాలను మెరుగుపరచడానికి ప్రధాని నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్ఫూర్తితో ఈ సదుపాయం కల్పించడం జరిగిందనీ, అందచేయబడిన ఈ వాహనాల ఉపయోగాన్ని పూర్తిగా పరిశీలించిన పిమ్మట మరిన్ని వాహనాలను దేవాలయానికి అందజేసే వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ముఖ్యంగా తెలుగు

(మిగతా 2లో)

రాష్ట్ర ప్రజలు గర్వపడేలా ముఖ్యమంత్రి పాలన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలను ఇతర రాష్ట్రాలు కూడా ఆదర్శంగా తీసుకుంటున్నాయని సి.ఆర్ మీడియా అకాడమీ ఆఫ్ ఎ. పి. చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు కొనియాడారు. సోమవారం ఉదయం 'అవర్ స్టేట్ - అవర్ లీడర్' లో భాగంగా "సుపరిపాలన దిశగా ఆంధ్ర ప్రదేశ్ రూపాంతరం" అనే అంశంపై జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో వైఎస్సార్ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో చర్చా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొమ్మినేని శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రజల వద్దకు సంక్షేమ ఫలాలను తీసుకెళ్ల లక్ష్యంతో ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థను తమిళనాడు ప్రభుత్వం కూడా అమలు చేసేందుకు సిద్ధమైందన్నారు. వలంటీర్ వ్యవస్థను మెచ్చుకున్న కేరళ ప్రభుత్వం ఆ రాష్ట్రంలో ఇలాంటి వ్యవస్థనే తీసుకొచ్చేందుకు చర్యలు చేపడుతోందన్నారు. ఏపీలో అమలవుతున్న కార్యక్రమాలను ఇతర రాష్ట్రాలు కూడా అనుసరిస్తున్నారనడానికి ఇవి ఉదాహరణలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం ఏర్పాటు చేయడం హర్షణీయమని ఆయన తెలిపారు. పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టగా తీవ్రంగా వ్యతిరేకించిన వారే తమ పిల్లలను ఆంగ్ల మాధ్యమ పాఠశాలల్లో చదివిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా హామీలను నెర వేర్చిందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో 50వేల కార్యాలయాలను ఏర్పాటు చేసి అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి

(మిగతా 2లో)

ఏయూతో పశ్చిమబెంగాల్ సైనిక సంక్షేమ శాఖ ఎంఓయూ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర విశ్వవిద్యాలయంతో పశ్చిమ బెంగాల్ సైనిక సంక్షేమ శాఖ అవగాహన ఒప్పందం చేసుకుంది. సోమవారం ఏయూ పీఏ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి సమక్షంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, పశ్చిమబెంగాల్ రాజ్య సైనిక్ బోర్డ్ డైరెక్టర్ బ్రిగేడియర్ పార్థ ప్రతిమ్ బారికలు సంతకాలు చేశారు. అవగాహన ఒప్పందంలో భాగంగా రక్షణ రంగాల ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు, దేశ రక్షణలో దివ్యాంగులైన సైనికులకు బి.ఏ ఫైన్‌ఆర్ట్స్, పెరఫార్మింగ్ ఆర్ట్స్‌లో సర్టిఫికేట్లు ప్రదానం చేసే విధంగా అవగాహన ఒప్పందం చేసుకున్నారు. రక్షణ రంగాల ఉద్యోగుల భార్యల సంక్షేమ సంఘం నిర్వహించే శిక్షణ కేంద్రాలలో తర్ఫీదు పొందిన, ప్రధాన మంత్రి కౌశల్ యోజనలో శిక్షణ పొందిన వారికి వారి విద్యార్హతలు, నైపుణ్యాలను పరీక్షించి మూడు సంవత్సరాల, ఐదు సంవత్సరాల డిగ్రీలను ప్రదానం చేస్తారు.

ఈ సందర్భంగా పశ్చిమబెంగాల్ రాజ్య సైనిక్ బోర్డ్ డైరెక్టర్

(మిగతా 2లో)

నమ్మకానికి నిదర్శనం చూపిన వెంకన్న

అక్కయ్యపాలెం, (విశాఖ సమాచారమ్): శ్రీధర్, లోవరాజు వెంకన్నస్వామివారి మొక్కు తీర్చుకునేందుకు ఈనెల 11న అక్కయ్యపాలెం శ్రీ లలితాంబ గుడి ప్రాంగణం నుంచి తిరుమల కొండపైకి కాలినడకన బయల్దేరారు. గొగులపాటి శ్రీధర్ ఆర్థిక సమస్యలు పరిష్కారమవ్వాలని, పోయిన డబ్బులు దొరకాలని వేడుకోగా ఆయనకు ఆ డబ్బులు తిరిగి దక్కాయి. ఆయన మొక్కు తీర్చుకొనుటకు తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి కొండపైకి కాలినడకన బయల్దేరారు. సోమవారం నాటికి 11 రోజులు పూర్తయింది. ఇప్పటికి విజయవాడ చేరుకున్నారు. ఈనెల

(మిగతా 2లో)

ఉద్యోగులకు సీఎం దసరా కానుక

ముఖ్యమంత్రి జగన్ ఉద్యోగులకు శుభవార్త చెప్పారు. పెండింగ్ లో ఉన్న రెండు డీఏల్లో ఒకటి దసరాకు విడుదల చేస్తామని ప్రకటించారు. ప్రభుత్వానికి - ప్రజలకు మధ్య ఉద్యోగులే వారధి అని పేర్కొన్నారు. ఏ ప్రభుత్వంతో పోల్చినా ఉద్యోగులకు మేలు చేసే విషయంలో మెరుగ్గా ఉన్నామని చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వం ఉద్యోగులదని చెప్పిన ముఖ్యమంత్రి, మంచి చేసే విషయంలో నాలుగు అడుగులు ముందుకు వేస్తామని హామీ ఇచ్చారు.

ఉద్యోగులకు డీఏ విడుదల: ఏపీ ఎన్జీవో 21వ రాష్ట్ర మహాసభలకు ముఖ్యమంత్రి జగన్ హాజరయ్యారు. తన ప్రభుత్వం ఏర్పాటు అయిన సమయం నుంచి ఉద్యోగుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాలను గుర్తు చేసారు. ఈ ప్రభుత్వం ఉద్యోగులదనీ, మంచి చేసే విషయంలో ముందు ఉంటుందని హామీ ఇచ్చారు. ఉద్యోగులకు రెండు డీఏలు బకాయి ఉండగా, జూలై 2022 డీఏను దసరా నాటికి విడుదల చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

మహిళా ఉద్యోగుల అదనపు మెడికల్ లీవ్స్ విషయంలోనూ ఉద్యోగుల డిమాండ్‌కు ఆమోదం తెలిపారు. ఉద్యోగుల ప్రయోజనాల్లో ఎక్కడా వెనక్కు తగ్గబోమని ప్రకటించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2.06 లక్షల ఉద్యోగాలు శాశ్వత ప్రాతిపదికన కల్పించామని సీఎం జగన్ వివరించారు.

రోల్ మోడల్‌గా జీఏఎస్ : ఏపీ ప్రభుత్వం నిర్ణయించిన గ్యారంటీ పెన్షన్ స్కీం దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తుందని సీఎం జగన్ చెప్పారు. సీపీఎస్ పరిష్కారం కోసం అనేక రకాల అధ్యయనాలు చేసామని వివరించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ పెన్షన్ గ్యారంటీ స్కీం తీసుకొచ్చామన్నారు.

ప్రభుత్వంపైన అసాధారణ భారం పడి, భవిష్యత్‌లో చేతులెత్తేసే పరిస్థితి రాకుండా నిర్ణయం తీసుకున్నామన్నారు. అదే సమయంలో ఉద్యోగుల పదవీ విరమణ తరువాత వారంతా చిరునవ్వుతో ఉండానే తాపత్రయతో ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పిన ముఖ్యమంత్రి, ఉరోజు లేదా రేపు ఆర్డినెన్స్ జారీ అవుతుందని వెల్లడించారు. అమలు చేయలేమని తప్పించుకోకుండా, అవకాశం మేర చేసామని చెప్పుకొచ్చారు.

(మిగతా 2లో)

దిలీప్ కుమార్‌కు ఘనస్వాగతం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్‌గా నియమితులై అనకాపల్లి వచ్చిన దంతులూరి దిలీప్ కుమార్‌కు వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఆయన అనుచరులు బ్రహ్మరథం పట్టారు. సోమవారం ఉదయం అనకాపల్లి చేరుకున్న దిలీప్ కుమార్‌ను రైల్వేస్టేషన్ నుండి ర్యాలీగా పార్టీ కార్యాలయానికి తీసుకువచ్చారు. పార్టీ కార్యాలయంలో మంత్రి గుడివాడ అమర్నాథ్‌ను దంతులూరి దిలీప్ కుమార్ ఘనంగా సత్కరించారు. తర్వాత మంత్రి అమర్నాథ్ కూడా దిలీప్ కుమార్‌ను అభినందిస్తూ సత్కరించారు. అనంతరం ఓపెన్ టాప్ జీప్ మీద దిలీప్ కుమార్, మంత్రి అమర్నాథ్, అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ కార్యకర్తల బైక్ ర్యాలీ మధ్య పార్టీ కార్యాలయం నుంచి బయలుదేరి పట్టణంలోని ప్రధాన మార్గాల గుండా ఊరేగింపుగా వెళ్లారు. దారి పొడవునా అభిమానులు దంతులూరికి, మంత్రి అమర్నాథ్‌కు పూలమాలలు వేసి సత్కరించారు. దంతులూరి అభిమానులు అతనిని ఒక క్రేన్ ద్వారా తీసుకువచ్చిన గజమాలతో సత్కరించారు. అలాగే విచిత్ర వేషధారణలు, బైక్ ర్యాలీలతో వైసిపి అభిమానులు హోరెత్తించారు.

ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ గురించి

ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఈ ఏడాది జూన్ రెండో తేదీన ఏర్పాటు చేయబడింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా జల రవాణా ఓడరేవులకు జలమార్గాలను అనుసంధానం చేయడం, వాటర్

(మిగతా 2లో)

స్పందనకు 213 అర్జీలు : కలెక్టర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాల పరిమితి లోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం దరఖాస్తుల పరిష్కారంపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం లో ఈ-కేవైసీ ప్రక్రియ చాలా ముఖ్యమైన అంశమని అన్నారు. అర్జీదారుని సమస్య పరిష్కరించిన తర్వాత దీనికి సంబంధించిన ఈ-కేవేసి వివరాలను సచివాలయం మహిళా పోలీస్ అసిస్టెంట్ ద్వారా ఇంటికి వెళ్లి తీసుకోవాలని అన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎల్‌లో పెండింగ్‌లో

(మిగతా 2లో)

46, 47 వార్డులలో పర్యటించిన జివిఎంసి కమిషనర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వార్డులలోని సమస్యలు పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. సోమవారం ఆయన జివి జోన్ 46, 47 వార్డుల పరిధిలోని కప్పరాడ స్వీపర్ కాలనీ, కైలాసపురం, కస్తూరి నగర్, శాంతినగర్ తదితర ప్రాంతాలలో డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరితో కలిసి పర్యటించారు.

ఈ సందర్భంగా 46వ వార్డులో ప్రధానంగా 24x7 తాగునీరు అందించాలని, శిథిలమైన కాలువలు, రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని, కస్తూరి నగర నుండి నేవినల్ హైవే వరకు ప్రధాన గెడ్డను ఆధునికరించాలని, పార్క్ క్వార్టర్స్‌లో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నందున పార్క్ అధికారులతో మాట్లాడి ఆ ప్రాంతంలో నిఘా ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, ఆటిచెట్ల పాలెం నుండి కైలాసపురం వరకు రోడ్డు ఫుట్ పాత్‌లు, కాలువలు నిర్మించాలని డిప్యూటీ మేయర్, కమిషనర్‌కు తెలియజేశారు.కమిషనర్ స్పందిస్తూ తాడిచెట్లపాలెం నుండి కైలాసపురం వరకు రోడ్డు కాలువల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశిస్తూ మిగిలిన పనులు అంచలంచలుగా చేపడుతామని కమిషనర్ డిప్యూటీ మేయర్‌కు తెలిపారు.

తదుపరి 47 వార్డులో కప్పరాడ ప్రాంతం కొండవాలు ప్రాంతం కావడం వలన కాలువలు శిథిలావస్థలో ఉన్నాయని వాటిని నిర్మించాలని, వార్డులో చాలా వరకు పనులు పెండింగ్‌లో ఉన్నందున వాటిని పూర్తి చేయాలని, తాగునీటి సమస్య తీర్చాలని, వార్డులో రోడ్లపై వాహనాలు పెడుతున్నందున రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, 275 సచివాలయం సిబ్బంది సరిగా విధులకు రావడం లేదని, స్వీపర్ కాలనీలో పారిశుధ్య కార్మికులు రావడంలేదని, వీధిలైట్లు సరిగా వెలగడం లేదని, రోడ్లను ఆక్రమించే బడ్జీలు ఉన్నాయని వాటిని తొలగించా లని, 36-96-55 గల ఇంటిలోనికి కాలువ నీరు వస్తున్నందున దానిని వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ కమిషనర్ దృష్టికి తీసుకురాగా, కమిషనర్ స్పందిస్తూ రహదారులపైన

పుట్ పాత్‌ల పైన ఆక్రమించి పెట్టిన బడ్జీలను వెంటనే తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. అలాగే రోడ్డుపై వాహనాలు పార్కింగ్ అంతర్గత సమస్యగా భావించి వాహనాలు పార్కింగ్ చేసుకునేందుకు వేరే మార్గం లేనందున పార్కింగ్ విషయంలో స్థానికులకు అవగాహన కల్పించి ప్రత్యామ్నాయ పార్కింగ్ కొరకు వ్రాత పూర్వకంగా సమర్పించాలని కార్పొరేటర్‌కు సూచించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ

(మిగతా 2లో)

భారతదేశంలో తమ కార్యకలాపాలను విస్తరిస్తూ తమ 158వ స్టోర్‌ను ప్రారంభించిన రాయల్ ఓక్

విజయనగరం, (విశాఖ సమాచారమ్): భారతదేశంలోని ప్రముఖ ఫర్నిచర్ బ్రాండ్ రాయల్ ఓక్ ఫర్నిచర్, ఆంధ్రప్రదేశ్ లోని విజయనగరం లో తన 158 వ స్టోర్‌ను ప్రారంభించడం ద్వారా భారతదేశంలో తన కార్యకలాపాలను మరింతగా బలోపేతం చేసుకుంది. ఈ స్టోర్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీ కోలగట్ల వీరభద్ర స్వామి, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జ శ్రీనివాస రావు , ఛార్టర్డ్ అకౌంటెంట్ మడిపల్లి రామారావు , ఎస్ వి ఎస్ శ్రీనివాస్ సుజాత గ్రూప్ చైర్మన్ జి శ్రీనివాస రావు , రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎలెక్ట్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు , హెూల్సేల్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు బుద్దెపు వెంకట రావు , డ గోల్డ్ , డైమండ్ జ్యువలరీ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ వి శ్రీనివాస రావు మరియు అభిమానుల సమక్షం లో ప్రారంభించారు.

ఈ కార్యక్రమం లో రాయల్ ఓక్ ఫర్నిచర్ చైర్మన్ శ్రీ విజయ సుబ్రమణియం, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మధన్ సుబ్రమణియం, ఫ్రాంచైజ్ హెడ్ శ్రీ కిరణ్ చాబ్రియా , డిజిటల్ మార్కెటింగ్ హెడ్ జై ప్రకాష్ గిరి , ఫ్రాంచైజ్ మేనేజర్ బత్తిన శివ కుమార్ , రాయల్ ఓక్ ఎం ఎస్ ఓ డిప్యూటీ జి ఎం తమ్మయ్య సైతం పాల్గొన్నారు.చాంద్ మేళా బ్యాండ్ ప్రత్యేకంగా అద్భుతమైన మెలోడీల మధ్య, ఫ్రాంచైజీ యజమానులు BVY సెట్టి & BV విశ్వనాధం అద్భుతమైన రీతిలో అవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

జిల్లా అభివృద్ధిపై రాజకీయాలకు అతీతంగా చర్చించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున కంటింజెన్సీయాక్షన్ ప్లాన్ తయారి చేసి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. జిల్లాలో పొలవరం ఎడమ కాలువ, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయకపోవడం వల్ల జిల్లా ప్రజలు కరువుకాటాలకు గురౌతున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. నాన్‌షెడ్యూల్ గిరిజనులకు నర్సిపట్నం కేంద్రంగా ఐటిడిఎ ఏర్పాటు చేయాలని పేర్కొన్నది. కోటవురట్ల మండలం గొట్టిపాడ పంచాయితీ అణుకు గిరిజనులు రహదారి నిర్మాణం, మౌళిక సదుపాయాలు, ఇల్లు. ఆశ కార్యకర్త నియామకం వంటి పలు సమస్యలపై జులై 7 నుండి 9లో నిరాహారదీక్షలు చేపడుతున్నా ప్రభుత్వ స్పందించకపోవడం అన్యాయం. నాన్‌షెడ్యూల్డ్ గిరిజన గ్రామాలలో మౌళిక వసతులు, ప్రభుత్వ పాఠశాలలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

జిల్లా పరిషత్ సమావేశంలో పార్టీలకు అతీతంగా జిల్లా అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని సభ్యులందరూ సమస్యలపై ప్రస్తావించి పరిష్కరించాలని సిపిఎం సూచిస్తోంది. నర్సీపట్నం కేంద్రం ఐటిడిఎ ఏర్పాటు చేయాలని జిల్లా పరిషత్‌లో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించాలని సిపిఎం కోరుకుంది. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తికి అవసరమైన నిధులు ప్రభుత్వం మంజూరు చేసేలా సభ్యులంతా ఏకోన్ముఖంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఏజన్సీలో పిటిజలకు, అణుకు పిటిజలకు అంత్యోదయ కార్డులు మంజూరు చేసేలా సమావేశం వారవ తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది.

చైర్మన్ అయిన 15 రోజులకే గ్యాంగ్‌స్టర్‌తో గొడవ

ముంబయి: పారిశ్రామిక, ఉపాధి కల్పనా రంగాల్లో విశిష్ట సేవలు అందించినందుకు ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటాకు కొద్ది రోజుల క్రితం మహారాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ రత్న అవార్డును ప్రదానం చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా రతన్ టాటాకు చెందిన పాత వీడియో ఒకటి సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. 2013లో కొలంబియా బిజినెస్ స్కూల్‌లో ఓ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న ఆయన, టాటా సన్స్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తొలి నాళ్లలో తనకు ఎదురైన అనుభవాన్ని వివరించారు. ఓ గ్యాంగ్‌స్టర్ తనను చంపేందుకు ఒప్పందం చేసుకున్నప్పటికీ ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా తన పని తాను చేసుకుంటూ వెళ్లినట్లు చెప్పారు. ఆ సమయంలో అతనితో రాజీ పడాలని చాలా మంది తనకు సూచించినా.. ఆ పని చేయలేదని చెప్పారు.

"టాటా గ్రూప్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన 15 రోజులకు నేను ఈ సమస్యను ఎదుర్కొన్నాను. మా సంస్థల్లో ఒకటైన టాటా మోటార్స్‌లో పెద్ద మొత్తంలో సంపద ఉందని భావించిన ఓ గ్యాంగ్‌స్టర్, ఎలాగైనా దాన్ని తన నియంత్రణలోకి తెచ్చుకోవాలనుకున్నాడు. మా సంస్థలో అతడికి 200 మంది అనుచరులు ఉన్నారు. వారితో కలసి కార్యకలాపాలు అడ్డుకోవాలనుకున్నాడు. కానీ, నేను మాత్రం అతడి ఒత్తిడికి తలగ్గకుండా.. అతడిని ఎదుర్కొనాలని నిర్ణయించుకున్నాను. నాతో ఉన్నవారు, సంస్థలోని ఉద్యోగులు మాత్రం గ్యాంగ్‌స్టర్‌కు పోలీసుల మద్దతు కూడా ఉండటంతో అతడితో రాజీ పడటం మంచిదని భావించారు. మేం ఊహించినట్లుగానే అతడు మా ప్లాంట్ కార్యకలాపాలను అడ్డుకున్నాడు. తన అనుచరులతో సమ్మెకు పిలుపునిచ్చాడు" అని రతన్ టాటా తెలిపారు.

సమ్మె పిలుపుతో కొద్ది మంది ఉద్యోగులు మాత్రమే విధులకు హాజరయ్యేవారని, వారికి అండగా ఉంటానని భరోసానిచ్చేందుకు తాను కూడా రోజంతా ప్లాంట్‌లోనే ఉండేవాడినని రతన్ టాటా వివరించారు. దీంతో మిగిలిన ఉద్యోగులు సైతం ప్లాంట్‌కు వచ్చి పనిచేయడం ప్రారంభించారని ఆయన చెప్పారు. అయితే, గ్యాంగ్‌స్టర్ మాత్రం ప్లాంట్ ముగుపడిందని ప్రచారం చేయడంతో, దాన్ని తిప్పికొట్టేందుకు ప్లాంట్ పనిచేస్తుందని, ఉద్యోగులు తిరిగి విధులకు హాజరయ్యారని తెలిసేలా కొన్ని ప్రకటనలు చేయించినట్లు తెలిపారు.

యాజమాన్యం వెనక్కి తగ్గడం లేదని గ్రహించి, మిగిలిన ఉద్యోగులు కూడా సమ్మెను విరమించడంతో గ్యాంగ్‌స్టర్ పథకం బెడిసికొట్టిందని రతన్ టాటా చెప్పారు. తర్వాత, గ్యాంగ్‌స్టర్‌ను పోలీసులు అరెస్టు చేశారని, అతడు జైలు నుంచి విడుదలయ్యాక తనను హత్య చేయించేందుకు ఒప్పందం చేసుకున్నాడని తెలిసి, చాలా మంది అతడితో రాజీ పడాలని సూచించారు. కానీ, తాను మాత్రం ఆ ఒత్తిడికి తలగ్గకుండా తన పని చేసుకుంటూ వెళ్లిపోయానని రతన్ టాటా వివరించారు.

జిల్లా ఎస్పీ "స్పందన" కార్యక్రమానికి 36 ఫిర్యాదులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా జిల్లా ఎస్పీ మురళీకృష్ణ ఆదేశాలు జారీ చేశారు.

"స్పందన" ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించిన జిల్లా ఎస్పీ నేటి పోలీసు స్పందన కార్యక్రమానికి 36 ఫిర్యాదు లలో అస్తి తగాదాలు మరియు కుటుంబ కలహాలు తదితర ఫిర్యాదులు అందాయి.

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ గారు నేరుగా ఫిర్యదు దారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు.

ఫిర్యాదు దారులుసమస్యలను ఎస్పీ గారి ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా, ఎస్పీ సానుకూలంగా స్పందించి, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి.సత్యనారాయణ రావు, డి.సి.టి.సి డిఎస్పీ పి.శ్రీనివాసరావు ఎస్సై డి.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పంచాంగం

మంగళవారం 22-08-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
శ్రావణ మాసం

తిథి : శు. షష్టి రా. 10.06
నక్షత్రం : స్వాతి తె. 04.45
వర్జ్యం : ఉ. 09.40 ల 11.19

పటిక బెల్లం లో మూడవవంతు

అరుణాచల ఆలయంలో జరిగిన యదార్థం

ఒకసారి అరుణాచల ఆలయ ప్రాంగణంలో ఇద్దరు పిల్లలు ఆడుకుంటుండగా వారి దృష్టి అరుణాచలుని సన్నిధి లోని హుండీపై పడింది.

ఆ పిల్లలిద్దరూ హుండీ లోని పైసల్ని ఎవరూ లేనపుడు సన్నని రేకుతో లాగి తీయటం ప్రారంభించారు.

అందులో ఒకడు "ఒరేయ్ ఎవరన్నా చూస్తున్నారేమో చూడరా" అన్నాడు ఇంకొకడితో...

రెండవవాడు చుట్టూ చూసి.... అరుణాచలుడు ఇంతేసి గుడ్లు ఏసుకొని చూస్తున్నాడురా అన్నాడు.

ఇద్దరు అరుణాచలుని కీ ఎదురుగా నిలబడి మా దొంగ తనం బయట పడకుండా చూచే బాధ్యత నీదే, అందుకు పటిక బెల్లం లో మూడవ వంతు నీకిస్తాము, ముగ్గురం సమానంగా తీసుకుందాం, ఇది మన ఒడంబడిక (అగ్రిమెంట్) అన్నాడు.

ఇలా ప్రతిరోజూ పటిక బెల్లం అరుణాచలునికి పెడుతున్నారు. ఆశ్చర్యంగా శివుని ముందు పెడుతున్న పటిక బెల్లం మాయమవుతోంది.

ఒకరోజు ఆలయ పూజారి ఇద్దరు దొంగల్ని పట్టుకొని ఆలయ అధికారికి అప్పగించాడు. వీళ్లిద్దరూ ఎనిమిదేళ్ల పసికాయలు, వీళ్ళను ఎలా శిక్షించాలి అని, అసలే పిల్లలూ మీరు ఇద్దరూ అంతరాలయంలో 108 ప్రదక్షిణలు చేయండి అని ఆజ్ఞాపించాడు ఆలయ అధికారి, ఇదేమీ శిక్ష అన్నాడు పూజారి...

పిల్లలు ఇద్దరూ ప్రదక్షిణాలు చేయడం ప్రారంభించారు, ఆలయ పూజారి, అధికారి దూరంగా కూర్చొని పిల్లల ప్రదక్షిణాలు చూస్తున్నారు వినోదంగా. ఇంతలో పూజారి, అధికారి ఒక్కసారిగా తృళ్ళి పడ్డారు, పరిశీలించి పిల్లల్ని మళ్ళీకసారి చూసారు, ఆ ఇద్దరి పిల్లలో పాటు, మూడవ పిల్లవాడు ప్రదక్షిణ చేయడం చూసారు, మూడవ పిల్లవాడు మెరిసిపోతున్నాడు మళ్ళీ మాయమవుతున్నాడు మాటిమాటికీ. ఇది గమనించి అధికారి మెల్లగా పిల్లల్ని సమీపించి మూడవ పిల్లవాడిని గట్టిగా వాటేసుకున్నాడు.

అద్భుతం!!

మూడవ పిల్లవాడు కాంతిరేఖగా మారి, గర్భాలయంలోకి వెళ్లి మాయమైపోయాడు.

అరుణాచలేశ్వరుడు దొంగ పటిక బెల్లం మూడవ వంతు తిన్నాడు కదా, అందుకని పరమేశ్వరుడు వారితో ప్రదక్షిణ చేస్తున్నాడన్నమాట.

ఆ అధికారి పిల్లల్ని బుజ్జగిస్తూ "అసలేం జరిగింది" అని అడిగాడు. పిల్లలు అరుణాచలేశ్వరుని వాటా గురించి చెప్పారు. అది విని వారు ఆశ్చర్యం, ఆనందంలో మునిగిపోయారు.

సాక్షాత్తు అరుణాచలేశ్వరుడు కూడా వారితో వాటా పంచుకున్నందుకు శిక్ష అనుభవించాడన్న మాట. ఆలయంలో సాక్షాత్తు అరుణాచలేశ్వరుడు ఉన్నాడు అనడానికి ఇంతకన్నా సాక్ష్యం ఏం కావాలి ?.

నిష్కల్మష ప్రేమకు, నిర్మల భక్తికి అరుణాచలేశ్వరుడు ఎలపుడూ బందియే !! అరుణా చలుడు కాంతి రూపంలో ఉంటాడని, అది అగ్ని లింగం అని శాస్త్రవచనం. ఆ పరిసర ప్రాంతాలలో మరియు కొండపైన అరుణాచలుడు కాంతి రూపంలో, కాంతి స్తంభం (beam of light) రూపం లో భక్తులని అనుగ్రహించిన సంఘటనలు అనేకం.

అటు హరికేన్... ఇటు భూకంపం... దక్షిణ కాలిఫోర్నియా అతలాకుతలం

అట్లాంటిక్ మహాసముద్రంలో ఏర్పడిన శక్తిమంతమైన హరికేన్ హిల్లరీ ఓవైపు తీవ్రస్థాయిలో ప్రభావం చూపుతుండగా, మరోవైపు భూకంపం సంభవించడంతో అమెరికాలోని దక్షిణ కాలిఫోర్నియా వణికిపోయింది. ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్ పై 5.1గా నమోదైంది. దీని ప్రభావంతో లాస్ ఏంజెల్స్ నగరంలోనూ ప్రకంపనలు వచ్చాయి. భూకంపానికి సంబంధించి ఆస్తినష్టం, ఇతర వివరాలు ఇంకా తెలియరాలేదు.

ఇప్పటికే హిల్లరీ హరికేన్ దక్షిణ కాలిఫోర్నియాను అతలాకుతలం చేస్తోంది. కాలిఫోర్నియాపై గడచిన ఎనిమిదిన్నర దశాబ్దాల కాలంలో ఈ స్థాయిలో హరికేన్ విరుచుకుపడడం ఇదే ప్రథమం. రాష్ట్రవ్యాప్తంగా కుండపోత వర్షాలతో వరదలు పొటెత్తాయి.

పామ్ స్ప్రింగ్స్ ప్రాంతంలో 6 నెలల్లో కురవాల్సిన వర్షం కేవలం 6 గంటల్లోనే కురిసింది. పామ్ స్ప్రింగ్స్ ఓ ఎడారి ప్రాంతం. ఇలాంటి ప్రాంతంలోనూ వరదలు వచ్చాయంటే అది హిల్లరీ హరికేన్ ప్రభావమే.

2.6 కోట్ల మంది ప్రజలపై "హిల్లరీ" ప్రభావం పడింది. రాగల కొన్ని గంటల్లో ఈ హరికేన్ ఉత్తర దిశగా పయనిస్తుందని అమెరికా వాతావరణ సంస్థలు అంచనా వేశాయి.

(మొదటి పేజీ తరువాయిలు)

తెలుగు వారికోసం ఎంపి ల్యాడ్స్ నిధులతో వారణాశిలో బ్యాటరీ కార్లను అందించిన జివిఎల్

ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు కాశీ విశ్వనాధుని దర్శనం మరింత సులభతరం అయ్యేటందుకుగాను,మరింత గొప్ప అనుభూతిని అందించే విధంగా ఈ సౌకర్యాలు ఉపయోగపడతాయని, కాశీ విశ్వనాథుని ఆలయానికి ఈ వాహనాలను అందజేసే అవకాశం తనకు వచ్చినందుకు తాను అదృష్టవంతుడనని జీవీఎల్ వ్యాఖ్యానించారు.

రాష్ట్ర ప్రజలు గర్వపడేలా ముఖ్యమంత్రి పాలన

చేపట్టిన సంస్కరణలు, సంక్షేమానికి జగన్ శ్రీకారం చుట్టారని కొనియాడారు.

డాక్టర్ వైఎస్సార్ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు శాంత మూర్తి మాట్లాడుతూ తమ సంస్థలో 700 మంది సభ్యులు ఉన్నారని, వీరిలో డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు, ఇంటలిజెన్స్ అధికారులు, వైస్ ఛాన్సలర్లు, ఐఎఎస్ అధికారులు ఉన్నారని తెలిపారు. ప్రజా సంకల్పయాత్రలో ప్రజల సమస్యలను గుర్తించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి సుపరిపాలన సాగిస్తున్నారన్నారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పలువురు అడిగిన ప్రశ్నలకు వక్తలు సమాధానమిచ్చారు.

ఈ కార్యక్రమంలో నాగార్జున యూనివర్సిటి రిజిస్ట్రార్ వి.సి వి.బాల మోహన్ దాస్, జాయింట్ డైరెక్టర్ ఎ.పి ఇన్సేవిషన్ సొసైటీ లావణ్య, ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ వెంకటరావు, 28 వార్డు కార్పొరేటర్ పల్లా దుర్గా రావు, యాక్సిస్ సెవెన్ ఇంఫ్రాక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పాల్ బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఏయూతో పశ్చిమబెంగాల్ సైనిక సంక్షేమ శాఖ ఎంఓయూ

బ్రిగేడియర్ పార్థో ప్రతిమ్ బారిక్ మాట్లాడుతూ సైనికోద్యోగులకు ఉన్నత విద్యను అందించే విధంగా ఏయూ చేస్తున్న కృషిని అభినందించారు. సైనికులే పదవీ విరమణ తరువాత నూతన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ఇవి ఎంతగానో ఉపయుక్తంగా నిలుస్తున్నాయన్నారు.

కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, పరీక్షల విభాగం డీన్ ఆచార్య డి.వి.ఆర్ మూర్తి, జిల్లా సైనిక్ బోర్డ్ ఉపాధ్యక్షుడు కల్నల్ ఎస్.ఎం బాషా, ఇంచార్జి జెసిఓ, ఫిఆర్సి సుబేదార్ మేజర్ బాజ షేక్, ఏయూ ఎన్‌డిసిసి అడ్జుక్ట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉజ్జ్వల్ కుమార్ ఘటక్ తదితరులు పాల్గొన్నారు.

నమ్మకానికి నిదర్శనం చూపిన వెంకన్న

30వ తేదీన తిరుమల కొండపైకి చేరుకొని మొక్కులు తీర్చుకుంటామని చెప్పారు. కాలినడకన బయలుదేరే ముందు మా తల్లిగారైన గోగులపాటి మాలతి మా అన్నయ్య, వదినలు సాయిరమేష్ వాణిలు తదితరుల కుటుంబసభ్యులు పెద్దలందరి ఆశీర్వాదాలతో ఈ యాత్ర కొనసాగించాను.

ఉద్యోగులకు సీఎం దసరా కానుక

ప్రతిపక్షాలకు కడుపుమంట : ప్రతిపక్షాలకు తన మీద కడుపుమంట ఉందని, రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసారు. వారి మాటలు నమ్మవద్దని సూచించారు. చంద్రబాబు హయాంలో ఉద్యోగాలు మొక్కుబడిగా విదిల్చారని జగన్ చెప్పుకొన్నారు. ఉద్యోగుల్లో ఏ పర్సాని చంద్రబాబు పట్టించుకోలేదన్నారు. 53 వేల మందిని హెల్త్ సెక్టార్ లో నియమించామని సీఎం వివరించారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇచ్చిన ప్రభుత్వమని గుర్తు చేసారు. కారుణ్య నియామకాల్లోనూ పారదర్శకత పాటించామని చెప్పారు. పదవీ విరమణ వయసు 60 నుంచి 62 ఏళ్లకు పెంచామన్నారు. ఎప్పుడూ నిజాయితీతోనే ఉద్యోగుల విషయం లో వ్యవహరించామని సీఎం జగన్ వివరించారు.

దిలీప్ కుమార్‌కు ఘనస్వాగతం

బొండు టూరిజం, వెసెల్స్ రిజిస్ట్రేషన్ తో పాటు కేంద్ర ప్రభుత్వం ఇన్ ల్యాండ్ వెస్సెల్ చట్టం అమలును ప్రోత్సహించడం ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ప్రధాన ఉద్దేశం.

కాగా జూలై 5వ తేదీన ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు ఏర్పాటు చేయడానికి నోటిఫికేషన్ జారీ అయింది. ఇందులో బోర్డు చైర్మన్, బోర్డు వైస్ చైర్మన్ (స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఐ అండ్ ఐ విభాగం) సీఈవో ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ (సభ్యుడు- కన్వీనర్), వైస్ చైర్మన్ ఇన్ ల్యాండ్ వాటర్ అథారిటీ ఆఫ్ ఇండియా తరఫున నోయిడా (ఉత్తర ప్రదేశ్)నుంచి ఒకరు సభ్యులుగా ఉంటారు. అదేవిధంగా ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి, ఏపీ మారిటైమ్ బోర్డు సీఈవో, చాంబర్ ఆఫ్ కామర్స్ నుంచి ఒకరు సభ్యులుగా వ్యవహరిస్తారు. ఇప్పుడు ఈ అథారిటీకి దంతులూరి దిలీప్ కుమార్ చైర్మన్ గా వ్యవహరిస్తున్నారు.

స్పందనకు 213 అర్జీలు : కలెక్టర్

ఉండకూడదని ఆయన చెప్పారు. పిటిషనర్లకు సమాధానం ఇచ్చే ముందు ఉన్నతాధికారులు క్షుణ్ణంగా పరిశీలించి మళ్లీ తిరిగి రాకుండా జాగ్రత్త పహించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు నాణ్యమైన పరిష్కారాలు అందించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించి జగనన్న కు చెబుదాం కార్యక్రమం పై సంతృప్తి స్థాయిలను మరింతగా పెంచాలని అధికారులను ఆదేశించారు. జిఎంసి, రెవెన్యూ , హౌసింగ్ , ఆర్‌డీసీఎల్, ఎండోమెంట్ , ఎడ్యుకేషన్ శాఖలకు సంబంధించి అర్జీలు పెండింగ్ శాతం అధికంగా ఉందని అన్నారు. ప్రజల నుండి విజ్ఞప్తులు వచ్చినపుడు సకాలంలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

నియోజకవర్గాల అభివృద్ధి సమీక్షలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన పలు సమస్యలపై అధికారులు దృష్టి సారించి తక్షణమే పరిష్కారానికి కృషి చేయాలని, ప్రతి సమస్యకూ సరైన సమాధానం ఇవ్వాలని ఆదేశించారు.

సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 213 విజ్ఞప్తులు అందాయి.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.యస్. విశ్వనాథన్, పోలీస్ అధికారులు , మున్సిపల్ అధికారులు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

46, 47 వార్డులలో పర్యటించిన జివిఎంసి కమిషనర్

ప్రణాళిక అధికారి సునీత, ప్రధాన వైద్యాధికారి నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ, పర్యవేక్షక ఇంజనీరు వేణుగోపాల్, కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాసు, ఎ.ఎం.ఒ.హెచ్. డాక్టర్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి కలెక్టర్ ఆఫీస్ దగ్గర ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహాధర్నా



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఎస్ఎఫ్ఐ జిల్లా సెక్రెటరీ ఎస్ రమణ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ హాస్టల్ విద్యార్థులను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని సరైన మౌలిక సదుపాయాల లేమని, పర్యర్లు లేక విద్యార్థుల మెనూ దార్లీల నుంచి జీతాలు ఇవ్వడం దుర్మార్గమని అన్నారు కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం రమణ మాట్లాడుతూ ఎస్సి హాస్టల్ విద్యార్థులకు జిల్లా వ్యాప్తంగా రక్షణ లేకుండా పోయిందని లోకల్ విద్యార్థులు వెళ్లి దాడి చేసి గాయపరిచే పరిస్థితి ఉరోజు హాస్టల్లో ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శివాజీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించడంలో ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేయడంలో ప్రభుత్వం పక్షపాతం చూపిస్తుందని అన్నారు. ఎస్ఎఫ్ఐ సంఘీభావంగా డివైఎఫ్ఐ ఉంటుందని తెలియజేశారు కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గొల్లి తరుణ్, వెంకటేష్ జిల్లా సహాయ కార్యదర్శి గీతాకృష్ణ, బాలాజీ తదితర విద్యార్థులు దాదాపు 600 మంది పాల్గొన్నారు.

ఈ నెల 23 న ఆంధ్ర కేసరి టంగుటూరి జయంతి

విజయనగరం: ఈ నెల 23 న ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారి జయంతి వేడుకలను ఉదయం 9.30 గంటలకు కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించనున్నట్టు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఒక ప్రకటన లో తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయం పరిధిలో నున్న హెచ్.ఓ.డీలు, వారి సిబ్బంది తో కలసి ఈ వేడుకలకు హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.

విశాఖ సమాచారమ్

మంగళవారం 22-08-2023

శ్రావణమాసం మంగళగౌరీ వ్రతం

కంటికి కనిపించే ప్రకృతి అంతా పరమేశ్వరీ స్వరూపమే. లౌకిక సమాజంలో మహిళలు ఆమెకు ప్రతిరూపాలు. మంగళత్వం, సౌభాగ్యం మహిళలకు అందజేసేది మంగళగౌరీ దేవి. ఆమె నిత్య సుమంగళి. సకల మంగళ ప్రదాయిని, మాంగల్యానికి అధిష్ఠాన దేవత. ఆ దేవి అనుగ్రహం ద్వారా నిత్య సుమంగళిగా ఉండే అనుగ్రహాన్ని అందుకుంటారు. ఈ ఫలితాన్ని ఆశిస్తూ చేసే ఆరాధన విధానమే మంగళగౌరీ వ్రతంగా లోకవ్యాప్తి పొందింది. నూతన వధువులు శ్రావణమాసంలో మంగళగౌరీ వ్రతం చేయడం శుభప్రదం.

మంగళకరమైన భావనలు కలిగి ఉండాలి. ఎల్లవుడూ శుభాలనే కోరుకోవాలి. అప్పుడే మనస్సు, మాట మంగళత్వానికి ప్రతీకలుగా మారుతాయి. జనన మరణాలను 'మంగం' అంటారు. తనను ఆరాధించిన భక్తులను జనన మరణ బాధల నుంచి విముక్తులను చేస్తుంది. కాబట్టే ఆ మహాశక్తికి మంగళ అనే పేరు ఏర్పడిందని శాస్త్ర గ్రంథాలు చెబుతున్నాయి. లౌకిక జీవనంలో కూడా ఆరోగ్య, సౌభాగ్య సంపదల్ని ఆ దేవి తన భక్తులకు వరాలుగా అనుగ్రహిస్తుంది. ఈ విషయాన్నే చండీ సప్తశతిలో 'దేహి సౌభాగ్యమారోగ్యం దేహిమే పరమం సుఖం' అని చెప్పారు.

పార్వతీదేవి దేహఛాయ నల్లగా ఉంటుంది. పరమేశ్వరుడేమో బంగారు వర్ణంతో ప్రకాశిస్తుంటాడు. ఆ స్వామి పక్కన నల్లని పార్వతమ్మ అర్థాంగిగా ఆసీనురాలై ఉంటుంది. పతిదేవుడు పరిహాసంగా అన్నాడో, తానే స్వయంగా అనుకున్నదో కానీ పార్వతి తన రంగు మార్చుకోవాలని నిర్ణయించుకుంది. తీవ్రమైన తపస్సు చేసి బంగారు ఛాయతో ప్రకాశించింది. పార్వతి నుంచి విడిపడిన నల్లని రూపు కాళిగా మారింది. గౌరవర్ణం అంటే ప్రకాశవంతమైన బంగారు ఛాయ అనే అర్థం ఉంది. ఈవిధంగా పార్వతి గౌరి అయింది.

చక్కని పసుపు వర్ణంతో ప్రకాశిస్తున్న దేవికి ప్రతీకగా పసుపుముద్దనే గౌరీదేవిగా అర్చిస్తారు. ఇతర పూజల్లో విగ్రహాలు లేదా అనేక విధాలైన ప్రతిమల్ని ఉపయోగిస్తారు కానీ గౌరీపూజలో మాత్రం పసుపు ముద్దనే ఉంచుతారు. పసుపు శుభానికి సంకేతం. సకల శుభాలూ ఈ దేవి అనుగ్రహం ద్వారా కలుగుతాయనటానికి ఇది ప్రతీక.

మంగళగౌరీ దేవిని ఆరాధించటం వివాహ సమయంలో ప్రారంభమవుతుంది. కన్యాదానానికి ముందుగా వధువు చేత గౌరీ పూజ చేయిస్తారు. తనకు సౌభాగ్యాన్ని అందించమని, ఈ భాగ్యం తనకు శాశ్వతం కావాలని కోరుకుంటూ వధువు గౌరీదేవిని ఆరాధిస్తుంది. తాను ఆరాధించిన గౌరీప్రతిమను వధువు కన్యవారింటనే విడిచిపెట్టి, అత్తవారింటికి చేరుతుంది. పెళ్ళైన తొలి ఏడాది నుంచి లేదా ఆ మూడవ సంవత్సరంలో కానీ గౌరీ వ్రతాన్ని చేపడుతుంది. అందుకోసం మళ్లీ శ్రావణ మంగళవారాల్లో పుట్టింటికి వస్తుంది. తాను వివాహ సమయంలో ఆరాధించిన గౌరీ ప్రతిమనే ఎదుట ఉంచుకుని వ్రతం చేస్తుంది. ఇలా వివాహమైన తరువాత ఐదు సంవత్సరాల పాటు పుట్టింటికి వచ్చి మంగళగౌరీ వ్రతాన్ని చేసుకోవటం తెలుగునాట ఆచారంగా ఉంది. అమ్మ చాటు ఆడపిల్ల అత్తింట్లో అడుగు పెట్టినప్పుడు ఆమెను పరిపూర్ణతలుగా తీర్చిదిద్దటమే మంగళగౌరీ వ్రతంలోని అంతరార్థం.

మంగళగౌరి నోములో తొలి వాయినాన్ని తల్లికే అందిస్తుంది అమ్మాయి. మరో నలుగురు ముత్తయిదువులకు కూడా వాయినాలు, తాంబూలాలు ఇచ్చి వారిని గౌరీ స్వరూపంగా ఆరాధన చేస్తుంది. పెద్దల ఆశీస్సులు అందుకోవటం, వారిని దైవాలుగా భావించటం మన వ్రతాచరణల్లో కనిపిస్తుంది. వ్రతంలో భాగంగా కాటుక తయారుచేయడం, నూతన వ్రాస్తాలు, మంగళకరమైన ఆభరణాలు ధరించటం, రుచికరమైన పిండివంటల్తో నివేదన కోసం సిద్ధం చెయ్యటం, వాయినాల పేరుతో చుట్టుపక్కల ఉన్న కుటుంబాలను కలుసుకోవటం, అక్కడి పెద్దల ఆశీర్వచనం తీసుకోవటం ఇవన్నీ సామాజిక బంధాలను పటిష్టపరచటంలో తమవంతు పాత్రని పోషిస్తాయి. నోము పేరుతో ఒక ఉన్నతమైన బంధాన్ని పదిలం చేసేందుకు మన పూర్వీకులు ఏర్పాటుచేసిన వ్యవస్థ ఇది.

ఆంధ్రసాహిత్యంలో గౌరీదేవి ప్రస్తావన, ఆరాధన అనేకచోట్ల కనబడుతుంది. ముఖ్యంగా భాగవతంలో అత్యంత రమణీయమైన రుక్మిణీ కల్యాణ ఘట్టంలో కనవస్తుంది. శ్రీకృష్ణుడిని వలపన రుక్మిణీదేవి తనకు విశ్వాసపాత్రుడైన అగ్నిద్యోతనుడనే బ్రాహ్మణునితో కృష్ణుడికి రాయబారం పంపిస్తుంది. ఎంతకాలమైనా కృష్ణుడి నుంచి సమాధానం రాదు. నిరంతరం గౌరీదేవిని అర్చించే రుక్మిణి 'అయ్య మహాదేవియాన నను రక్షింప నెరుంగవో ఎరుగదే నా భాగ్యమెట్లున్నదో' - గౌరీదేవి నా మొర ఆలకించలేదా. నన్ను రక్షించటానికి పూనుకోదా? నా భాగ్యం ఎలా ఉందో అంటూ వాపోతుంది. కానీ, లోకానలేే చల్లని తల్లి గౌరమ్మ రుక్మిణి మొర ఆలకించింది. కృష్ణుడు వస్తానంటూ సందేశం పంపించాడు. రుక్మిణీ కల్యాణ ఘట్టం లోకానికి ఆదర్శప్రాయంగా నిలచింది. ఇదంతా గౌరమ్మ దీవెన ఫలితమే. మహాభారతాన్ని అనువాదం చేసే సందర్భంలో తిక్కన సోమయాజి కూడా 'క్రియన గౌరినాబరగు జెల్వగు చిత్తము పల్లవింప భద్రాయిత మూర్తివై...' అంటూ గౌరీదేవిని ప్రస్తావిస్తాడు. పురాణగాథల్లో సీత, మండోదరి వంటి పతివ్రతలు నిరంతరం గౌరీదేవిని ఆరాధించిన ఇతివృత్తాలు ఉన్నాయి.

నేటికీ తెలంగాణ ప్రాంతంలో అత్యంత ఘనంగా జరుపుకునే బతుకమ్మ పండుగలో మహిళలు పాడేవి గౌరమ్మ పాటలే. జానపదుల పాటల్లో ఎక్కువ భాగం గౌరమ్మ పాటలే ఉంటాయి. వానలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని, తమ పసుపు కుంకుమలు చల్లగా కాపాడాలని కోరుకుంటూ జానపద మహిళలు గౌరమ్మను కొలుస్తారు. మొక్కులు కూడా గౌరమ్మకే చెల్లిస్తారు. జనం గొంతుకలోనే కాదు గుండెల్లోనూ కొలువైన తల్లి గౌరమ్మ. ఆమె మంగళదాయిని. సర్వార్థ ప్రదాయిని. ఆ తల్లి ఆరాధన ద్వారా సకల శుభాలనూ పొందుదాం.

"జగనన్న కు చెబుదాం"కు 108 వినతులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని "జగనన్నకు చెబుదాం"కు 108 అర్జీలు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో "జగనన్నకు చెబుదాం (స్పందన)" కార్యక్రమంలో కమిషనర్‌తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ "జగనన్నకు చెబుదాం" లో మొత్తం 108 ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో ఒకటవ జోన్‌కు 01, రెండవ జోన్‌కు 17, మూడవ జోన్‌కు 16, నాల్గవ జోన్‌కు 11, ఐదవ జోన్‌కు 11, ఆరవ జోన్‌కు 13, ఎనిమిదవ జోన్‌కు 11, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 28 ఫిర్యాదులు, మొత్తం 108 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటిలో పరిపాలన & అక్కౌంట్స్‌కు 5, రెవెన్యూకు 18, పబ్లిక్ హెల్త్‌కు 7, టౌన్ ప్లానింగ్‌కు 47, ఇంజినీరింగ్‌కు 19, హార్టికల్చర్‌కు 4, యుసిడికు 8 ఫిర్యాదులు వచ్చాయి అని తెలిపారు. వాటిని పరిశీలించి ఆ ఫిర్యాదులను మూడు రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ప్రతి సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న "జగనన్నకు చెబుదాం" కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరిస్తున్న వినతులు, సలహాల అంశాలపై ఆయా విభాగాధిపతులు చేపట్టిన చర్యలకు సంబంధించిన వివరాలతో కూడిన సమాచారంతో తరువాత వారం వచ్చే "జగనన్నకు చెబుదాం" కార్యక్రమానికి ముందుగా సమర్పించవలసిన వివరాలను ఆయా విభాగాధిపతులు సిద్ధం చేయాలని కమిషనర్ తెలిపారు. ఆయా వివరాలను తరువాత వారంలో సమర్పించడం వలన నిర్ణీత సమయంలో ఎన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నది తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డాక్టర్ వై శ్రీనివాస రావు, డాక్టర్ వి. సన్యాసి రావు, ప్రధాన ఇంజినీర్ రవికృష్ణ రాజు, సిసిపి సునీత, సిఎంఓహెచ్ డాక్టర్ నరేష్ కుమార్, డిసిపి నరేంద్ర రెడ్డి, కార్యదర్శి పి. నల్లనయ్య, డిసి(రెవెన్యు) ఫణిరామ్, డిడి(హార్టికల్చర్) దామోదర రావు, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రావు, ఎఫ్.ఎ & ఎ.ఓ మల్లికాంబ, డిసిఓ చంద్రిక, పిఓ(యుసిడి) సూర్య కళ, పర్యవేక్షక ఇంజినీర్లు సత్యనారాయణ రాజు, వినయ్ కుమార్, కృష్ణారావు, రామ్మోహన్ రావు, ఖ్యాంసన్ రాజు, డిసిఓ చక్రధర్, డిఇఓ శ్రీనివాసు, డిసిపిలు, ఎసిపిలు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మన్‌కు అరుదైన గుర్తింపు

విజయనగరం: ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, సుపరిపాలన అందిస్తున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావుకు దేశంలోనే విశేష గుర్తింపు లభించింది. ఆయనకు అరుదైన ఆహ్వానం అందింది. పంచాయితీరాజ్ వ్యవస్థలో సుపరిపాలన అంశంపై జమ్మూ కాశ్మీర్లోని శ్రీనగర్లో సోమవారం ప్రారంభమైన మూడు రోజుల జాతీయ స్థాయి వర్క్ షాపులో ఆయన పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జెడ్పీ చైర్మన్లు అందరికీ ఆయన ప్రాతినిధ్యం వహిస్తూ, రాష్ట్రం తరపున ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సదస్సుకు రాష్ట్రం తరపున పంచాయితీరాజ్ కమిషనర్ ఏ.సూర్య కుమారి, అడిషనల్ కమిషనర్ ఎం.సుధా కరరావు, విజయనగరం జెడ్పీ చైర్మెన్ మజ్జి శ్రీనివాసరావు, చిత్తూరు జిల్లా పుంగనూరు ఎంపిపి భాస్కరరెడ్డి, ఎస్సీసి (బిసి) బాలాజి, తణుకు మండలం దువ్వ సర్పంచ్ ఏ.వెంకట సూర్యనారాయణ మూర్తి, ఎలమంచిలి మండలం పెనుమర్రు సర్పంచ్ కె.గోపి రాష్ట్రం తరపున హాజరయ్యారు. సుపరిపాలన ద్వారా సుస్థిరాభివృద్ధి సాధించడం, ప్రజలకు మెరుగైన పాలన, విద్య, వైద్య సదుపాయాలను అందించడం ఈ వర్క్ షాప్ ముఖ్య ఉద్దేశ్యం.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా పర్యటనా ఏర్పాట్లలో జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు బిజిగా ఉన్నప్పటికీ, ఈ ప్రతిష్ఠాత్మక అవకాశాన్ని వదులుకోకుండా, ఆయన హుటాహుటిన జమ్మూకాశ్మీర్ బయలుదేరి వెళ్లారు. జాతీయ సదస్సులో పాల్గొన్న తరువాత, కేంద్ర పంచాయితీ రాజ్ శాఖా మంత్రిని, వివిధ రాష్ట్రాల ప్రజా ప్రతినిధులను, కేంద్ర ఉన్నతాధికారులను కలిసి, పలు అంశాలపై శ్రీనివాసరావు చర్చించారు. ఈ అరుదైన సదస్సుకు హాజరైన జెడ్పీ చైర్మన్‌ను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

మెంటాడ: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ఈ నెల 25న జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, పర్యటనా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎ.నాగలక్ష్మి పరిశీలించారు. అమె సోమవారం సాయంత్రం మెంటాడ మండలం కుంటిన వలస, దత్తిరాజేరు మండలం మరదాం గ్రామాల్లో పర్యటించారు. మరదాం వద్ద ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభా స్థలిని సందర్శించారు. అధికారులతో మాట్లాడి చేస్తున్న ఏర్పాట్లను తెలుసుకున్నారు. వర్షాకాలం కావడంతో, వర్షం పడినా సభకు ఎటువంటి ఇబ్బంది రాకుండా, పటిష్టమైన సభా వేదికను, షామియానాను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిరాటంకంగా సభ జరగాలని, ఎటువంటి అంతరాయం కలగకూడదని స్పష్టం చేశారు. కూర్చోడానికి సరిపడా కుర్చీలను, లైటింగ్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడకుండా, తగిన చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. పార్కింగ్ కోసం కేటాయించిన స్థలాలను పరిశీలించారు. విఐపిల వాహనాలకు వేరుగా పార్కింగ్ స్థలాన్ని కేటాయించాలని, సామాన్య ప్రజలు తరలివచ్చే వాహనాలకు సభాస్థలి సమీపంలో పార్కింగ్ ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. హెలీప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించి, అక్కడ కూడా విఐపిలు వేచి ఉండటానికి, వాహనాల పార్కింగ్‌కు తగిన ఏర్పాటు చేయాలన్నారు. ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖను, డిసిహెచ్ఎస్‌ను ఆదేశించారు.

కుంటినవలసలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం శంకుస్థాపన కార్యక్రమం, శిలాఫలకాన్ని ఏర్పాటు చేస్తున్న ప్రాంతాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో జరుగుతున్న నేలను చదును చేసే పనులపై ఆరా తీశారు. వేగంగా పనులు పూర్తి చేయాలన్నారు. ఇక్కడి నుంచి పంచాయితీరాజ్ శాఖ ఆధ్వర్యంలో యుద్ధప్రాతిపదికన నిర్మిస్తున్న సుమారు 4 కిలోమీటర్ల రహదారి పనులను తనిఖీ చేశారు. రోడ్డును విస్తరించి, కొత్త పాలలను వేయడమే కాకుండా, ఇరువైపులా పటిష్టపరచాలని సూచించారు. పనులు రాత్రిపగలూ నిర్వహించి, త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. గిరిజన విశ్వ విద్యాలయం వివరాలను తెలియజేస్తూ ఏర్పాటు చేస్తున్న ప్రదర్శన ఏర్పాట్లను పరిశీలించారు. సమగ్ర వివరాలతో ప్రదర్శన ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

దళితులకు నష్ట పరిహారం ఇవ్వాలి : సీఐటీయూ

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): నక్కపల్లి మండలం,చందనాడ లో ప్రభుత్వం వారు వైజాగ్ చెన్నై ఇండస్ట్రీల్ కారిడార్ కొరకు సేకరిస్తున్న చందనాడ దళితుల ఢి.ఫారం భూములకు, గుల్ల బట్టీల భూములకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ నక్కపల్లి తహశీల్దార్ అంబేద్కర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు మాట్లాడుతూ చందనాడకు చెందిన పేద దళితులకు చెందిన ఢి.ఫారం భూములకు, గుల్ల బట్టీల భూములకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని అప్పటివరకు భూములు స్వాధీనం చేసుకోవడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ కుదరదని తెలిపారు. పిరంతా నిరుపేద దళితులని పిరికి అనాటి ప్రభుత్వాలు పేదలుగా గుర్తించి ఢి.ఫారం భూములు ఇచ్చారని, ఆ భూములు పైనే ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిడి సన్యాసి, ఏడిడి మన్నియ్య, పెదపూడి సువర్ణ రాజు, ఏడిడి పోతురాజు, కాతేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చెలిమితోడ

డా. కొచ్చర్లకోట వెంకట సత్యనారాయణ మూర్తి (Dr.kvs)
9538742224

జాగ్రత్త వహించు

ఆ.వె. ఇరుగు పొరుగు పట్ల ఇసుమంత దయలేని
వలసినవుడు సాయపడని వాని
విన్న పాలు వినకు వీడ్కోలు పలుకుము
చెంత చేర నీకు చెలిమితోడ

ఆత్మ బంధువు

ఆ.వె కష్టకాలమందు కాపుండు మనుజుడే
యాత్మ బంధువెపుడు యవని లోన
విశ్వ మున్నవరకు వీడవలదువాని
చేతి నెపుడు ధరని చెలిమితోడ.

ఆడబిడ్డలెవరు?

ఆ.వె అమ్మ యున్నను మనకాదిగురువగును
అమ్మ లేని జనులకమ్మ వెవరు
ఆడబిడ్డ లంద రమ్మలే వార్కని
చెప్పుచుంటి నీకు చెలిమితోడ

ఈర్ష్యను వీడు

ఆ.వె ఎంత చదువు చదివి యెన్ని విద్యలు నేర్వ,
పొరుగువాని పెంపు పొనగనపుడు
వాని చదువు, విద్య వల్లకాటి సమము
చింత చేసి చూడ చెలిమితోడ.

మార్పు - విలువ

ఆ.వె ఇనుప ముక్క విలువ యినుమంత కావచ్చు
రూపుమారగనె రూకలచ్చు
మనిషి విలువ కూడ మారితే పెరుగును
చేసి చూపు నువ్వు చెలిమితోడ

ముంచే వినయాలు

ఆ.వె వెన్నుపోటు పొడవ వినయాలు కురిపించు
మనుషు లుండు రిలను మనని ముంచ.
పడగ దాచుకున్న ఫణి రాజు చందాన
చింత చేరునిన్ను చెలిమితోడ

కార్యమే నిత్యము

ఆ.వె కాల చక్ర గతిని కాయంబు రాలగా
కాలి బూడిదగును కాష్ఠమందు
నీవు చేయు పనులు నిత్యమై నిలుచురా!
చేసి చూపు మంచి చెలిమితోడ

తెలివితో మెలుగు

ఆ.వె తిండి గింజలేక తిరుగాడు మనుజుడు
తిండి దొరకగానే తెలివి మరచి
తందనాలు తొక్కు దగులుబాజ నెపుడు
చేరనీకుదరిని చెలిమితోడ

మంచి మాట

ఆ.వె ఎన్ని రూకలిచ్చి ఎంత మేల్జేసినా
మాట మంచి లేక మమత చెడును
కట్టె కున్నకనులు కాంతులీయనటుల.
చేయ వలెను సేవ చెలిమితోడ.

చేరు వారి దరిని

ఆ.వె చిన్ని పాప ముద్దు చీకాకు తొలగించు
పెద్దవారి చెంత పెరుగు బుద్ధి
చిత్తమందు నిలిపి జీవమున్న వరకు
చేరువారి దరిని చెలిమితోడ.

గాజుల అలంకరణలో శ్రీ నూకంబిక అమ్మవారు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): శ్రావణ మాసం సందర్భంగా ప్రసిద్ధి చెందిన అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారిని ఆలయ నిర్వాహకులు లక్ష గాజులతో అలంకరించారు. అలంకరణలో అమ్మవారిని దర్శించుకు నేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి సహాయ కమిషనర్ బండారు ప్రసాద్ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

వీటితో ముఖంపై మచ్చలు మాయం

ముఖంపై వచ్చే పిగ్మంటేషన్‌కి, మచ్చలకి కారణాలు వెతికి చూస్తే హార్మోనల్ చేంజెస్ ఒకటిగా తెలుస్తుంది. హార్మోన్ల మార్పుల వల్ల ఆడవారిలో హార్మోన్ల ఇంబ్యాలన్స్, ప్రెగ్నెన్సీలో వస్తుంది. ముఖ్యంగా పీసీఓఎస్, హైపోథైరాయిడ్, మెనోపాజ్ వంటి సమస్యలు వస్తాయి. ఈ కారణంగా ఇరిటేషన్, మొటిమలు, నల్ల మచ్చలు ఏర్పడతాయి. ఇవన్నీ కూడా స్కిన్‌ని అన్‌ఈవెన్‌గా కనిపించేలా చేస్తాయి. మెలనిన్ తగ్గడం వల్ల స్కిన్‌పై అనేక సమస్యలు వస్తాయి.

మెలనిన్ కారణంగా ట్యాన్ పెరిగిపోతుంది. పిగ్మంటేషన్, డార్క్ ప్యాచెస్, ఏజింగ్ లక్షణాలు కనిపిస్తాయి.

ఇన్‌ఫ్లమేషన్: ముఖంపై వచ్చే డార్క్ ప్యాచెస్‌కి ఇన్‌ఫ్లమేషన్ కూడా ఓ కారణమే. దీని వల్ల డార్క్ ప్యాచెస్ వచ్చి చూడ్డానికి మచ్చల్లా ఏర్పడతాయి. ఇది ఎగ్జిమా, మొటిమలకి కారణమవుతుంది.

నీరు తక్కువగా తీసుకోవడం కూడా చర్మ సమస్యలకి కారణమని చెప్పొచ్చు. నీరు సరిగ్గా తీసుకోకపోవడం వల్ల డార్క్ ప్యాచెస్ ఏర్పడతాయి. కాబట్టి ఏ సీజన్ అయినా నీరు ఎక్కువగా తీసుకోవడం అలవాటు చేసుకోండి. దీనివల్ల స్కిన్ హీల్ అవుతుంది.

కొన్నిసార్లు మనం తీసుకునే మందుల వల్ల కూడా చర్మ సమస్యలు కూడా వస్తాయి. ముఖ్యంగా డయాబెటిస్ వేసుకునే ట్యాబ్లెట్స్ మెలనిన్ ఉత్పత్తిపై ప్రభావం చూపిస్తుంది. దీని కారణంగా ముఖంపై పిగ్మంటేషన్, నల్ల మచ్చలు ఏర్పడతాయి.

ముఖంపై ఏర్పడే మచ్చలు తగ్గాలంటే ఫేషియల్ ఆయిల్ తీసుకుని మసాజ్ చేస్తుండాలి. రెగ్యులర్‌గా ఆయుర్వేదిక్ ఆయిల్ అయినా చందన్, కోకొనట్, కుంకుమాది తైలం వంటివాటిని తీసుకుని మసాజ్ చేయాలి. వీటి వల్ల చర్మంపై మచ్చలు తగ్గడమే కాకుండా చర్మం మెరుస్తుందని ఆయుర్వేద ఎక్స్‌పర్ట్స్, టివిసి కో ఫౌండర్ శ్రేద సింగ్ చెబుతున్నారు.

అదే విధంగా.. ఇంట్లోనూ కొన్ని పదార్థాలతోనూ చర్మాన్ని మెరిపించొచ్చు. లైకోపీన్ ఎక్కువగా ఉండే టమాటాని తీసుకుని వాటిని ఎండవల్ల కమిలిపోయిన చర్మంపై రుద్దడం వల్ల నల్లని మచ్చలు, పిగ్మంటేషన్ తగ్గి చర్మం మెరుస్తుంది. ఇది అప్లై చేశాక 20 నిమిషాలు తర్వాత కడిగేయాలి.

పసుపుతో ప్యాక్.. కొద్దిగా పసుపు తీసుకుని అందులో పెరుగు, శనగపిండి కలిపి థిక్ పేస్ట్‌లా చేయాలి. దీనిని ఫేస్‌ప్యాక్‌లా వేయాలి. ముఖానికి ప్యాక్ వేసి ఆరగానే గోరువెచ్చని నీటితో కడగాలి.

పప్పు.. మైసూర్ పప్పులో కూడా ప్యాక్ వేసుకోవడం వల్ల చర్మంపై ఉన్న మచ్చలు తగ్గుతాయి. దీనినే ఎర్ర కందిపప్పు అంటారు. ఇందుకోసం 50 గ్రాముల ఎర్ర కందిపప్పుని తీసుకుని నీటిలో పోసి నానబెట్టాలి. ఇప్పుడు దీనిని మెత్తని పేస్ట్‌లా చేసి ముఖంపై అప్లై చేయాలి. దీని వల్ల చర్మంపై ఉన్న నల్ల మచ్చలిల్లు తగ్గిస్తుంది.

సన్‌స్క్రీన్.. అదే విధంగా రెగ్యులర్‌గా సన్‌స్క్రీన్ అప్లై చేయడం కూడా స్కిన్ డ్యామేజ్ నుంచి తప్పించేలా చేస్తుంది. దీనిని అప్లై చేయడం వల్ల ప్రమాదకరమైన యూవీ రేడియేషన్ తప్పించుకోవచ్చు. ఇందుకోసం ఓవీ ప్రొటెక్షన్ ఉన్న సన్‌స్క్రీన్‌ని తీసుకుని రెగ్యులర్‌గా అప్లై చేస్తుంటే పిగ్మంటేషన్, ఎర్లీ ఏజింగ్, నల్లని మచ్చలకి కారణమయ్యే యూవీఏ కిరణాల నుంచి తప్పించుకోవచ్చు.

ఈ ఎక్సర్‌సైజ్‌తో.. ముఖంపై ముడతలు మాయం అవుతాయ్..!

వయసు పైబడే కొద్దీ.. ముఖంపై ముడతలు పడటం సాధారణ విషయమేమే. కానీ, ఈ రోజుల్లో 20, 30 లలోనే ముఖంపై ముడతలు వచ్చి.. చిన్న వయస్సులోనే వృద్ధాప్య ఛాయలు కనిపిస్తున్నాయి. ముఖంపై పొషకాల లోపంతో, ఒత్తిడి వల్ల, నిద్రలేమి వల్ల, కంప్యూటర్ స్క్రీన్ కు దగ్గరగా కూర్చోవడం వల్ల, ఎండలో ఎక్కువగా తిరగడం వల్ల, స్మోకింగ్, డ్రింకింగ్ కారణంగా.. ముఖంపై ముడతల సమస్య ఎక్కువైంది. ముడతలను తగ్గించడానికి.. ఫేస్ పాక్స్, కెమికల్ క్రీమ్స్ వాడుతూ ఉంటారు. రోజూ కొన్ని ఫేషియల్ ఎక్సర్‌సైజ్ ప్రాక్టిస్ చేస్తే.. ముఖంపై ముడతలు మాయం అయ్యి.. యంగ్‌గా ఉంటారు.

నుదుటి మీద ముడతలు దూరం అవ్వాలంటే..

తరచూ కళ్లు ఎగరేయడం, నదురు చిట్టించడం చేసేవారికి నుదుటిమీద ముడతలు ఉంటూ ఉంటాయి. కనుబొమల నుంచి నుదిటి వరకూ ఉన్న చర్మాన్ని లాగి పట్టుకోవాలి. ఇలా కనీసం రోజూ పది సార్లు చేస్తుంటే అవి క్రమంగా తగ్గుతాయి.

మూతి చుట్టూ ముడతలు మాయం..

మూతి తిప్పడం వల్ల.. నోటి చుట్టూ ముడతలు కనిపిస్తూ ఉంటాయి. నోటిలో గాలి నింపి, పెదాలను బిగపట్టాలి. దీంతో బుగ్గలు అబ్బుతాయి. అప్పుడు పెదాలను చేత్తో కాసేపు నొక్కి ఉంచాలి. ఇలాచేస్తే నోటి చుట్టూ ముడతలు క్రమంగా తగ్గుతాయి.

మెడ భాగంలో వ్యాయామం..

మెడ భాగంలో ముడతలు పడినా చూడటానికి బాగుండదు. నిల్చుని, తలని కొంచెం వెనక్కి అనాలి. ఇప్పుడు మీ కళ్లని పై కప్పు వైపు తిప్పాలి. మీ పెదాలని కొంచెం పైకి లాగి పై కప్పుని చుంబించడానికి ప్రయత్నిస్తున్నట్లుగా ఉండాలి. ఈ పొజిషన్‌లో 5 సెకండ్ల పాటు ఉండాలి. కనీసం పది సార్లు ఈ వ్యాయామం చెయ్యాలి.

రెండు చేతుల చూపుడూ, మధ్య వేళ్లను ముందుగా కంటికొలను దగ్గర పెట్టి.. చూపుడు వేలుని మాత్రం నెమ్మదిగా మర్దన చేస్తూ కొన దగ్గరకు తీసుకెళ్లాలి. ఈ సమయంలో మధ్య వేలితో చర్మాన్ని గట్టిగా పట్టి ఉంచాలి. ఇలా కనీసం రెండు నిమిషాలైనా చేయాలి. ఇలా రోజూ చేస్తే.. కళ్లకింద ముడతలు దూరం అవుతాయి.

అక్కడ ఇన్ఫెక్షన్ సోకి దురదగా ఉంటే ఇలా చేయండి..

ప్రతి ఒక్కరు కూడా ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి. ఏ చిన్న సమస్య వచ్చినా సరే చిన్నదే కదా అని వదిలేయకూడదు. సమయానికి తగిన వైద్యం తీసుకుంటే సేఫ్ గా ఉండొచ్చు. అయితే చాలా మందిలో ఉండే చెడ్డ లక్షణం ఏమిటంటే ఏదైనా చిన్న సమస్య వచ్చినా పెద్ద సమస్య వచ్చిన దానిని నెగ్లెక్ట్ చేస్తు ఉంటారు. అది నిజంగా తప్పు. ఎందుకంటే చిన్న దన్నవి కూడా పెద్ద సమస్యకి దారి తీసే అవకాశం వుంది.

అయితే ఫంగల్ ఇన్ఫెక్షన్స్‌లో వివిధ రకాలు ఉన్నాయి. ఉదాహరణకి ఆస్ట్ ఇన్ఫెక్షన్స్, ఫంగల్ నెయిల్ ఇన్ఫెక్షన్ ఇలా పలు రకాలు వున్నాయి. కానీ చాలా మందికి దీని పై అంత అవగాహన లేదు. అయితే ఈ రోజు మనం అసలు ఈ ఫంగల్ ఇన్ఫెక్షన్స్ అంటే ఏమిటి..?, ఫంగల్ ఇన్ఫెక్షన్స్ లో రకాలు ఏవి..? అనే దాని గురించి తెలుసుకుందాం. మరి ఎటువంటి అలస్యం లేకుండా దీని కోసం ఇప్పుడే పూర్తిగా చూసేయండి. దీనితో మీకు ఫంగల్ ఇన్ఫెక్షన్స్ గురించి క్లియర్ గా తెలుసుకోవచ్చు. అలానే వాటి వలన ఎలాంటి సమస్యలు వస్తాయి అనేది చూడచ్చు.

ఆస్ట్ ఇన్ఫెక్షన్స్: ఈ ఇన్ఫెక్షన్ అనేది శరీరంలో వివిధ రకాల భాగాలకి సోకుతుంది. ఆస్ట్ అనే ఫంగస్ ద్వారా ఇది వ్యాపిస్తుంది. ముఖ్యంగా అయితే నోరు, గొంతు, గట్ మరియు వాజినా ప్రాంతంలో వచ్చే అవకాశం ఉంటుంది. అయితే కాండ్లికేషన్స్ ఏమి రావు. నోట్లో వచ్చే ఇన్ఫెక్షన్స్ మరియు వాజినాలో వచ్చే ఇన్ఫెక్షన్స్ తగ్గించొచ్చు. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం ఆస్ట్ ఇన్ఫెక్షన్ ఉంటే లోపల బుగ్గల్లో తెల్లటి ప్యాచెస్ వస్తాయి.

అలానే నాలుక మీద, నోట మీద, గొంతులో ఈ ఇన్ఫెక్షన్ వస్తుంది. రుచి లేక పోవడం నొప్పి కలగడం లాంటివి కూడా మనం ఆస్ట్ ఇన్ఫెక్షన్స్ లో గమనించవచ్చు. వజనల్ ఇన్ఫెక్షన్ల లో అయితే దురద రావడం, నొప్పి కలగడం ఇలాంటివి మనం గమనించవచ్చు. యాంటీ ఫంగల్ మెడిసిన్స్ ఉపయోగించి వీటిని తగ్గించుకోవచ్చు. అలానే డాక్టర్ ని కన్సల్ట్ చేసి పరిష్కారం పొందవచ్చు. కాబట్టి ఆస్ట్ ఇన్ఫెక్షన్ వస్తే వాటికి తగిన చికిత్స చేయించుకోండి. దీనితో ఈ సమస్య నుండి బయట పడవచ్చు.

అథ్లెట్ ఫుట్ : ఇది కూడా ఒక ఫంగల్ ఇన్ఫెక్షన్. డెర్మటోఫైట్స్ వలన ఇది వ్యాపిస్తుంది. వాతావరణం వేడిగా ఉన్నప్పుడు ఈ జబ్బులు వస్తాయి. పాదం పై ఉండే చర్మం పైన ఇన్ఫెక్షన్స్ వస్తాయి. అలానే చేతిలో, గోళ్ళ మీద కూడా ఈ ఫంగల్ ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంటుంది. అలానే ఇది ఒకరి నుంచి మరొకరికి సోకే అవకాశం కూడా ఉంటుంది. దురద కలగడం, మండడం లాంటివి దీని యొక్క లక్షణాలు. ఈ వ్యాధి నుంచి మీరు బయట పడాలంటే యాంటీ ఫంగల్ మెడిసిన్స్ ఉపయోగించ వచ్చు లేదా మీరు ఒకసారి డాక్టర్ ని కన్సల్ట్ చేసి డాక్టర్ రికమెండ్ చేసిన యాంటీ ఫంగల్ మెడిసిన్ ని ఉపయోగిస్తే మరీ మంచిది. ఇలా ఈ సమస్య నుండి బయట పడవచ్చు.

రింగ్‌వార్మ్ : రింగ్‌వార్మ్ అనేది కూడా ఒక ఫంగల్ ఇన్ఫెక్షన్. అయితే ఈ సమస్య వలన ఏమవుతుంది..?, అసలు ఇది ఏ భాగాలలో వస్తుంది..? అనేది చూస్తే.. ఈ రింగ్ వార్మ్ అనే ఫంగల్ డెడ్ టిష్యూ ద్వారా వ్యాపిస్తుంది. గోళ్ళు, చేతులు ఇలా వివిధ భాగాల్లో ఉండే డెడ్ స్కిన్ వలన ఇది వస్తుంది. రింగ్ లాంటి ప్యాట్లు ఎక్కువగా ఈ ఇన్ఫెక్షన్ సోకినప్పుడు కనబడతాయి.

ఇక ఈ ఇన్ఫెక్షన్ తగ్గాలంటే ఏం చెయ్యాలి అనేది చూస్తే.. ఈ ఫంగల్ ఇన్ఫెక్షన్ నుండి బయట పడాలి అంటే వాటా అప్లస్ వున్నాయి. యాంటీ ఫంగల్ క్రీమ్, మందులు, స్ప్రే, అయింట్మెంట్ వంటివి ఈ సమస్య నుండి బయట పడేస్తాయి లేదా ఒకవేళ మీకు లక్షణాలు మరీ ఎక్కువగా ఉన్నట్లయితే మీరు డాక్టర్ ని కన్సల్ట్ చెయ్యడం మంచిది. అలా మీరు ఈ ఫంగల్ ఇన్ఫెక్షన్స్ ని తగ్గించుకుంటూ పూర్తిగా రికవరీ అవ్వచ్చు. ఇలా రింగ్ వార్మ్ అనే ఫంగల్ ఇన్ఫెక్షన్ నుండి సులువుగా బయట పడచ్చు. అంతే కానీ సమస్య చిన్నదే కదా అని నెగ్లెక్ట్ చేయడం ఏ మాత్రం మంచిది కాదు.

జాక్ ఇచ్ : ఇది కూడా ఒక రకమైన ఫంగల్ ఇన్ఫెక్షన్. డెర్మటోఫైట్స్ వలన ఈ ఫంగల్ ఇన్ఫెక్షన్ వస్తుంది ఇది చర్మాన్ని ఎఫెక్ట్ చేస్తుంది. తొడలు మరియు ఇతర ప్రాంతాల్లో వుండే చర్మాన్ని ఇది ఎఫెక్ట్ చేస్తుంది. ఈ ఫంగల్ ఇన్ఫెక్షన్ వచ్చిందంటే చర్మం ఎర్రగా మారడం, దురదలు కలగడం, రంగు మారడం రావడం జరుగుతాయి.

అయితే ఈ ఫంగల్ ఇన్ఫెక్షన్ నుండి ఎలా బయట పడవచ్చు అనేది చూస్తే... జాక్ ఇచ్ అనే ఈ ఫంగల్ ఇన్ఫెక్షన్ నుండి బయట పడాలంటే మనకి వివిధ రకాల అప్షన్స్ ఉన్నాయి. అవి ఏమిటంటే యాంటీ ఫంగల్ క్రీమ్, పౌడర్ లాంటివి వున్నాయి. ఇలా మీరు యాంటీ ఫంగల్ క్రీమ్ ని కానీ పౌడర్ ని కానీ వాడి ఫంగల్ ఇన్ఫెక్షన్ నుండి బయట పడవచ్చు. ఒకవేళ కనుక మీకు లక్షణాలు ఎక్కువగా ఉన్నా ఇబ్బంది ఎక్కువగా ఉన్న డాక్టర్ ని వెంటనే కన్సల్ట్ చేయండి. దీనితో డాక్టర్ మీకు మంచి సలహా ఇస్తారు తద్వారా సమస్య నుండి బయట పడవచ్చు. కాబట్టి అలస్యం చేయకుండా ఫంగల్ ఇన్ఫెక్షన్స్ ని త్వరగా తగ్గించుకోండి.

ఫంగల్ ఇన్ఫెక్షన్: ఫంగల్ నెయిల్ ఇన్ఫెక్షన్స్ అనేవి కేవలం చర్మానికి మాత్రమే కాదు గోర్లకు కూడా వ్యాపిస్తాయి. గోళ్ల రంగు మారిపోవడం ఇలాంటి లక్షణాలు మనకు కనబడతాయి. అలానే విపరీతంగా గోళ్ళు నొప్పి వస్తాయి. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ చెప్పిన దాని ప్రకారం ఫంగల్ ఇన్ఫెక్షన్స్ వచ్చాయంటే తగ్గడం చాలా కష్టం. అలానే యాంటీ ఫంగల్ ట్రీట్మెంట్ ద్వారా సులువుగా అవి తగ్గవని కూడా తెలుస్తాయి. అయితే మరి ఈ సమస్య వస్తే ఏం చేయాలి అని అనుకుంటున్నారా...? మరి అది కూడా చూద్దాం. ఈ ఫంగల్ ఇన్ఫెక్షన్ కనుక వచ్చిందంటే యాంటీ ఫంగల్ పిల్స్ ని తీసుకోవాలి.

ఈ పిల్స్ ని తీసుకోవడం వల్ల సమస్య తగ్గుతుంది. కాబట్టి మీకు గోర్ల లో ఇలాంటి సమస్య ఉంటే కచ్చితంగా డాక్టర్ ని కన్సల్ట్ చేయండి. దీనితో సమస్య నుండి దూరంగా ఉండొచ్చు.

స్పోరోట్రిచోసిస్ : ఇది కూడా ఒక రకమైన ఫంగల్ ఇన్ఫెక్షన్. మట్టి ద్వారా కూడా ఇది వచ్చే అవకాశం ఉంటుంది. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ ప్రకారం గులాబీ మొక్కలు వంటి వాటి నుండి కూడా ఇది వస్తుంది. అయితే ఇందులో మూడు రకాలు ఉన్నాయి. ఒకటి చర్మానికి వస్తుంది మరొకటి ఊపిరితిత్తులకు వస్తుంది. అలాంటి మరొక రకం కూడా ఉంది. చర్మానికి వచ్చే ఈ ఫంగల్ ఇన్ఫెక్షన్ వలన ఏమవుతుందంటే చర్మానికి గాయాలు అవ్వడం, చర్మం పగలడం లాంటివి జరుగుతాయి.

అలానే చిన్న చిన్న కురుపులు లాంటివి వస్తాయి. అయితే ఇవి ఒకటి నుండి పన్నెండు వారాల పాటు డెవలప్ అవుతాయని సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అంటుంది. అలానే ఊపిరితిత్తులకి కూడా ఇది వస్తుంది. దగ్గు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు చెస్ట్ పెయిన్ జ్వరం లాంటి లక్షణాలు మీరు గుర్తించ వచ్చు. ఒకవేళ కనుక మీకు ఇలాంటి లక్షణాలు కనుక కనబడ్డాయంటే డాక్టర్ ని కన్సల్ట్ చేయండి. దీనితో ఈ ఫంగల్ ఇన్ఫెక్షన్ నుండి బయట పడవచ్చు లేదు అంటే అనవసరంగా ఇబ్బందులు వస్తూ ఉంటాయి. కాబట్టి తప్పక తగిన సమయానికి వైద్యం తీసుకుని సమస్య నుండి దూరంగా ఉండండి. ఏ బాధ లేకుండా ఆనందంగా, ఆరోగ్యంగా వుండండి.

రాత్రి ఇవి తింటే ఉదయానికల్లా మలబద్ధకం దూరం

20 శాతం మంది జనాభా మలబద్ధకం సమస్యతో ఇబ్బంది పడుతూ ఉంటారు. అయితే ఈ రోజు నిపుణులు కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్పారు. ఇక్కడ కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయి. ఈ ఆహార పదార్థాలను తీసుకుంటే కచ్చితంగా మలబద్ధకం సమస్య ఉండదు.

మలబద్ధకం సమస్యతో బాధపడే వాళ్ళు దీన్ని చూస్తే ఖచ్చితంగా మీ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అలానే మీకు సమస్యలేమీ కూడా ఉండకుండా ఆరోగ్యంగా ఉండడానికి ఇది తోడ్పడుతుంది. అయితే మరి ఇక ఎటువంటి ఆలస్యం చేయకుండా నివుణులు చెబుతున్న అద్భుతమైన చిట్కాలు గురించి చూస్దాం.

చాలా మంది సతమతమయ్యే సమస్యల్లో కాన్స్టిపేషన్ ఒకటి. వివిధ కారణాల వల్ల కాన్స్టిపేషన్ సమస్య వస్తుంది. తక్కువ ఫైబర్ తీసుకోవడం, ఫిజికల్ ఇన్ యాక్టివిటీ ఇలా మొదలైన కారణాల వల్ల కాన్స్టిపేషన్ సమస్య వస్తుంది. అయితే ఇక్కడ మల బద్ధకం సమస్యకు చెక్ పెట్టడానికి కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయి. ఈ ఆహార పదార్థాలను కనుక మీరు డైట్ లో తీసుకుంటే కచ్చితంగా ఈ సమస్య నుండి బయట పడవచ్చు.

ఆపిల్స్ : ఆపిల్స్ తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది. రోజుకు ఒక ఆపిల్ తీసుకుంటే డాక్టర్‌కి దూరంగా ఉండొచ్చు అన్న సంగతి అందరికీ తెలుసు. ఆపిల్స్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది ఆపిల్ తీసుకోవడం వల్ల బౌల్ మూమెంట్ రెగ్యులర్ అవ్వడానికి సహాయపడుతుంది. అదే విధంగా మలబద్ధకం సమస్యకు చెక్ పెట్టడానికి ఆపిల్స్ ఎంతగానో మేలు చేస్తాయి. ఆపిల్స్‌లో లాక్సేటివ్ ఫైబర్ ఉంటుంది. దీనినే పెక్టిన్ అంటారు.

స్టడీ ప్రకారం మలబద్ధకం సమస్య ఉన్న వాళ్ళు పెక్టిన్ సప్లిమెంట్స్ తీసుకున్నారని తెలుస్తాంది. నాలుగు వారాల పాటు ఇలాంటి ఆహార పదార్థాలను ఇవ్వడం వల్ల కాన్స్టిపేషన్ సమస్యకి వాళ్ళు చెక్ పెట్టేశారు. అలానే గట్ హెల్త్ కూడా బాగా ఇంప్రూవ్ అయింది. ఇలా ఇది ఎంతో బాగా ఉపయోగపడుతుంది. కనుక మీరు రెగ్యులర్ గా ఆపిల్స్ ని తీసుకోండి. ఒకవేళ కనుక మీకు ఆపిల్ పండ్లను తినాలి అని లేక పోతే యోగర్ట్, ఓట్మీల్ వంటి వాటితో మిక్స్ చేసుకుని తినండి. తద్వారా ఈ ప్రయోజనాలను పొందండి.

ప్రూన్స్ : ప్రూన్స్‌లో కూడా చాలా అద్భుతమైన గుణాలు ఉంటాయి విటమిన్ ఎ, ఇ, పొటాషియం కూడా ఇందులో సమృద్ధిగా ఉంటుంది. డైజెస్టివ్ హెల్త్ కి ఇవి బాగా ఉపయోగపడతాయి. మల బద్ధకం సమస్య నుండి బయట పడడానికి బాగా హెల్ప్ చేస్తాయి. సుమల్ ఫ్రీక్వెన్సీని పెంచుతుంది అలానే మలబద్ధకానికి పూర్తిగా స్వస్తి చెప్పేస్తుంది. మీరు పంచదార వేసుకోకుండా ఒక గ్లాసు ప్రూన్ జ్యూస్ తీసుకుంటే మంచిది. తద్వారా కాన్స్టిపేషన్ సమస్యకి పూర్తిగా చెక్ చెప్పేయొచ్చు.

కివి : కివి మనకి దొరుకుతూనే ఉంటాయి. వీటిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. అలానే ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. జీర్ణానికి ఇది బాగా ఉపయోగపడుతుంది. అలానే ఇది డైజెస్టివ్ ట్రాక్ కి చక్కటి మేలు చేస్తుంది. ఒక సంవత్సరం పాటు స్టడీ జరపగా.. మలబద్ధకం తో బాధపడే వాళ్ళు 33 మంది కాన్స్టిపేషన్ పున్నా వాళ్ళు 20 మంది లేని వాళ్ళు ఇందులో పాల్గొన్నారు. నాలుగు

వారాల పాటు రోజుకి రెండుసార్లు కివిని ఇచ్చేవారు. అయితే కివి తీసుకోవడం వల్ల అద్భుతమైన ప్రయోజనాలు కనపడ్డాయి. ఇది మలబద్ధకంను తగ్గించడానికి బాగా హెల్ప్ అయ్యింది. కాబట్టి కివిని మీరు తీసుకోండి. కాన్స్టిపేషన్ కి ఇక గుడ్ బై చెప్పేయండి.

అవిసె గింజలు : అవిసె గింజలు ఆరోగ్యానికి చక్కటి మేలు చేస్తాయి అన్న సంగతి అందరికీ తెలుసు. ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. అలాగే ఇతర ప్రయోజనాలు కూడా మీరు అవిసె గింజలతో పొందొచ్చు. 10 గ్రాముల అవిసె గింజల్లో మూడు గ్రాముల ఫైబర్ ఉంటుంది. మలబద్ధకం సమస్యతో బాధపడే వాళ్ళకి ఇది చక్కని మేలు చేసింది. అవిసె గింజలు మీరు డైరెక్ట్‌గా తీసుకోవచ్చు లేదా జ్యూసులు, షేక్స్ మొదలైన వాటితో సర్వ్ చేసుకోవచ్చు. అవిసె గింజల నూనె కూడా ఉంటుంది దానిని కూడా మీరు సలాడ్స్ మొదలైన వాటిలో వాడొచ్చు. ఇలా అవిసె గింజలతో కూడా మీరు మల బద్ధకం సమస్యకు చెక్ చెప్పేయొచ్చు.

పియర్స్ : ఇవి కూడా మలబద్ధకం సమస్యను పోగొడతాయి. ఒక మీడియం పైజు పియర్స్‌లో అరు గ్రాముల ఫైబర్ ఉంటుంది. మలబద్ధకం సమస్యని ఇది త్వరగా పోగొడుతుంది. ఇందులో ఇతర అద్భుతమైన గుణాలు కూడా ఉంటాయి. అవి కూడా సహాయం చేస్తాయి. కాబట్టి మలబద్ధకం సమస్యతో బాధ పడే వాళ్ళు ఈ పండ్లని కూడా ఎక్కువగా తీసుకుంటూ ఉండండి. మీరు ఈ పండ్లను తినొచ్చు లేదు అంటే సలాడ్స్, స్మూతీ, శాండ్విచ్ మొదలైన వాటిని తయారు చేసుకొని కూడా తీసుకోవచ్చు. ఎలా తీసుకున్న వీటి వల్ల అద్భుతమైన ప్రయోజనాలు కనపడతాయి. కాన్స్టిపేషన్ సమస్య కూడా పోతుంది.

బీన్స్ : బీన్స్ ఆరోగ్యానికి చాలా మంచిది. ఫైబర్ కూడా వీటిలో సమృద్ధిగా ఉంటుంది. మలబద్ధకం సమస్యతో బాధపడే వారికి బాగా ఉపయోగపడతాయి. సూప్‌లని సాల్డ్‌గా మార్చడానికి కూడా ఇది బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి బీన్స్ ని కూడా మీరు ఎక్కువగా వాడండి. మీరు బీన్స్ తో కర్రీస్ వంటివి తయారు చేసుకోవచ్చు. లేదంటే సూప్ మొదలైన వాటిని కూడా చేసుకు తీసుకోవచ్చు. బీన్స్ తీసుకోవడం వల్ల బ్లోటింగ్, గ్యాస్ వంటి సమస్యలు కూడా తగ్గుతాయి.

రబర్బ్ : ఇది కూడా మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. దీనిలో లాక్సేటివ్ ఎఫెక్ట్ ఉంటుంది. దీని వల్ల కూడా అద్భుతమైన ప్రయోజనాన్ని మీరు పొందొచ్చు. ఓట్ మీల్ వంటి వాటిలో దీనిని చేసుకుని తీసుకో వచ్చు. ఇది గట్ హెల్త్ కి చాలా మేలు చేస్తుంది.

ఆర్టిచోక్స్: ఇందులో ప్రొబయోటిక్స్ ఉంటుంది ఫైబర్ కూడా దీంట్లో ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల కూడా మలబద్ధకం పూర్తిగా తగ్గుతుంది. ఇలా దీనితో కూడా మీకు మంచి మేలు కలుగుతుంది. కాబట్టి దీనితో కూడా మీరు వివిధ రకాల రెసిపీలని తయారుచేసుకొని తీసుకుంటే మంచిది దీనితో మలబద్ధకం సమస్యను పూర్తిగా దూరం చేసుకోచ్చు.

కెఫిర్: ఇది ఫెర్మెంటెడ్ మిల్క్ బేవరేజ్. ఇందులో ప్రొబయోటిక్స్ ఎక్కువగా ఉంటాయి. గట్ బ్యాక్టీరియాకి కూడా మంచిదే. మలబద్ధకాన్ని కూడా తగ్గిస్తుంది. సుమల్ ఫ్రీక్వెన్సీని పెంచుతుంది. అలానే ఇంప్రూవ్ చేస్తుంది. కాబట్టి వీటిని కూడా మీరు రెగ్యులర్ డైట్ లో తీసుకోండి. సలాడ్ స్మూతీస్ వంటి వాటిలో కూడా చేసుకుని మీరు తయారు చేసుకోవచ్చు. ఇలా అద్భుతమైన ప్రయోజనాలను వీటి ద్వారా పొందొచ్చు.

ఫిగ్స్ : వీటిలో కూడా ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. బౌల్ మెమ్మెంట్ కి ఉపయోగ పడుతుంది. చాలామంది కాన్స్టిట్యూషన్ సమస్యలో బాధ పడతారు. అలాంటి వారు రెగ్యులర్ గా తీసుకుంటే అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. ఇందులో 16 శాతం ఫైబర్ ఉంటుంది. మీరు ఫ్రూట్ సలాడ్ వంటి వాటిని చేసుకు తినవచ్చు లేదా స్మూతీస్ మొదలైన వాటిపై కూడా చేసుకుని తీసుకోవచ్చు.

చిలకడ దుంపలు: వీటిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. అలాగే విటమిన్స్, మినరల్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. మలబద్ధకం సమస్యతో బాధ పడే వాళ్లకు ఇది చాలా మంచిది. ఒక మీడియం పైజు చిలకడదుంప లో నాలుగు గ్రాముల ఫైబర్ ఉంటుంది. చిలగడ దుంపల్ని ఉడకబెట్టుకొని తీసుకోవచ్చు లేదు అంటే వివిధ రకాల రెసిపీలని తయారు చేసుకుని కూడా తీసుకోవచ్చు. మీరు కాన్స్టిపేషన్ సమస్యతో బాధ పడుతున్నట్లయితే తప్పక చిలకడదుంపలు డైట్ లో తీసుకోండి. వెంటనే మీకు మంచి ఇంప్రూవ్మెంట్ కనపడుతుంది. వీటిని బేక్ చేసుకుని కూడా తీసుకోవచ్చు లేదా మామూలు బంగాళ దుంపలుని తయారు చేసుకున్నట్లు వీటితో రెసిపీలను తయారు చేసుకోవచ్చు. ఎలా తీసుకున్న అద్భుతమైన ప్రయోజనాలను మీరు చిలగడుంపతో పొందొచ్చు.

అవకాడో: అవకాడోలో కూడా పోషక పదార్థాలు సమృద్ధిగా ఉంటాయి. మలబద్ధకం సమస్యని కూడా ఇది దూరం చేస్తుంది. మలబద్ధకంతో బాధపడే వారికి ఇది చక్కటి సహాయం చేస్తుంది. ఫైబర్ సమృద్ధిగా ఉండే అవకాడో తీసుకోవడం వల్ల బరువు కూడా తగ్గవచ్చు. వీటిని బేక్ చేసుకు తీసుకోవచ్చు లేదా టాప్ చేసుకొని కూడా మీరు దీనిని తీసుకోవచ్చు.

ఓట్ బ్రాన్: ఇందులో కూడా ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. మలబద్ధకం సమస్యను దూరం చేస్తుంది. గ్లూటెన్ బ్రెడ్ వంటివి కూడా మీరు దీంతో తయారు చేసుకొని తీసుకోవచ్చు తద్వారా మలబద్ధకం సమస్యను పూర్తిగా తగ్గించవచ్చు.

చూశారు కదా మన ఇంట్లో ఉండే ఆహార పదార్థాలతో మలబద్ధకం సమస్య నుండి ఎలా బయట పడవచ్చు అనేది. కనుక ఈ ఆహార పదార్థాలను మీరు మీ డైట్ లో తప్పక తీసుకుంటే కాన్స్టిపేషన్ సమస్య కి పూర్తిగా గుడ్ బై చెప్పేసి ఆరోగ్యంగా ఉండొచ్చు. అలానే ఏ సమస్య కూడా లేకుండా ఆనందంగా ఉండొచ్చు.

పడవ బోల్తా పడి.. తల్లితో సహా ఇద్దరు చిన్నారులు గల్లంతు

ఏపీలో బాపట్ల జిల్లా నిజాంపట్టం హార్బర్ ముఖద్వారం వద్ద పడవ బోల్తా పడి ముగ్గురు గల్లంతయ్యారు.

నాగాయలంక మండలం ఉలచెట్లదిబ్బ నుంచి ముత్తాయపాలెం వెళ్తుండగా కెరటాల ఉధృతికి ఒక్కసారిగా పడవ బోల్తా పడింది.

ఈ ప్రమాదంలో తల్లి సాయివర్షిక (25) సహా ఇద్దరు చిన్నారులు తనిష్ (7), తరుణేశ్వర్ (1) గల్లంతయ్యారు.

సమాచారం అందుకున్న అధికారులు.. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి

పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియుఆధ్వర్యంలో ఫార్మా సిటీలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ముఠా కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కే. వెంకీ నాయుడు మాట్లాడుతూ ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని ఈఎస్ఐ పిఎఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ముఠా కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ వంటి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఠాకార్మిక సంఘ సిఐటియుసంఘాలు కర్రి పోతి నాయుడు, ఆడారి రాజు, పి చిన్నారావు, దేముడు, కె. భాగబాబు. సత్తిబాబు, రాము, రమణ, ముత్యాలు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఏయూ తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాషా వారోత్సవాలు

ఆంధ్రప్రదేశ్ అధికార భాషాసంఘం మరియు తెలుగు భాషాభివృద్ధి ప్రాధికారసంస్థ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి ఆంధ్రవిశ్వకళాపరిషత్, తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఆగస్టు 29 న కళా ప్రపూర్ణ గిడుగు రామమూర్తి పంతులు గారి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్న తరుణంలో తెలుగు భాషా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలుగు శాఖాధిపతి ఆచార్య జజ్రా అప్పారావు తెలియజేసారు.ఆగస్టు 23 నుండి 29 వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 2 గంటలనుండి సాయింత్రం 5 గంటల వరకు వారం రోజులు తెలుగు భాషా వారోత్సవాలు ఆంధ్ర విశ్వకళాపరిషత్ తెలుగు విభాగ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు తెల్పారు.ఇందులో విశాఖపట్నంలోని అన్ని కళాశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని వారోత్సవాల ముగింపురోజు విజేతలకు బహుమతులు,ప్రశంసా పత్రాలు ప్రధానం చేయబడతాయని వివరించారు. తెలుగు భాషా వారోత్సవ వివరాలను ఆచార్య జజ్రా అప్పారావు వివరిస్తూ 23 వ తేది బుధవారం వ్యాసరచన పోటీలు,24 వ తేదీ గురువారం వక్తృత్వ పోటీలు,25 వ తేదీ శుక్రవారం పద్యపఠనం,26 వ తేదీ శనివారం తెలుగు భాషా సాహిత్యాలపై క్విజ్ ,27వ తేదీ ఆదివారం నిష్ణాతులైన భాషా సాహిత్యవేత్తలు మరియు పుర ప్రముఖులచే చర్చా గోష్ఠి ,28 వ తేదీ సోమవారం గిడుగు రామమూర్తి రచనలపై ఉపన్యాసాలు,29 వ తేదీ మంగళవారం సమాపనోత్సవ కార్యక్రమం నిర్వహించబడుతుందని వివరించారు.ఈ సమాపనోత్సవ కార్యక్రమానికి ఆంధ్రవిశ్వకళాపరిషత్ తెలుగు శాఖాధిపతి ఆచార్య జజ్రా అప్పారావు అధ్యక్షత వహిస్తుండగా ముఖ్యఅతిథిగా అర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ నరసింహారావు,విశిష్ట అతిథులుగా ఆచార్య వెలమల సిమ్మన్న,ఆచార్య జి యోహాన్ బాబు,ఆత్మీయ అతిథులుగా డా దామెర వెంకట సూర్యారావు,డా పరవస్తు ఫణిశయనసూరి హాజరవుతారని తెలియజేసారు.

కుటుంబ సమేతంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందిన మాజీ మంత్రి



తిరుపతి (వెంకటేశ్వర స్వామి ఆలయం) సోమవారం భారత దేశంలో నే అత్యంత పుణ్యక్షేత్రాలు లలో ఒకటైన ఏడు కొండలు ల్లో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకొని వేద పండితులు మంత్రోచ్చారణ మధ్య పూజలో పాల్గొని ఆపద మొక్కుల వాని మెండైన ఆశీర్వాదాలు పొందిన మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు.

2024 ఎన్నికల్లో బ్రాహ్మణులకు ఐదు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ సీటు కేటాయించాలి

బ్రాహ్మణ మేధావుల సమాఖ్య ఏకగ్రీవ తీర్మానం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాబోయే2024 ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బ్రాహ్మణ సామాజిక వర్గానికి ఐదు ఎమ్మెల్యే సీట్లు, ఒక ఎంపీ సీటు కేటాయించాలని విశాఖపట్నంలో శ్రీ వేద విజ్ఞాన్ పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన బ్రాహ్మణ మేధావుల సదస్సులో పాల్గొన్న బ్రాహ్మణ ప్రతినిధులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు రెండు లక్షల మంది బ్రాహ్మణులు కలిగిన విశాఖలో రెండు ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పార్టీలకు అతీతంగా ఎన్ని కల్లో పోటీ చేయడానికి బ్రాహ్మణులు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు ఏ పార్టీ బ్రాహ్మణులకు టిక్కెట్ ఇచ్చిన వారి విజయానికి కృషి చేస్తామని బ్రాహ్మణ మేధావులు ఈ సందర్భంగా తీర్మానం చేశారు. 2014 అంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన దగ్గర్నుంచి రాష్ట్ర క్యాబినెట్లో బ్రాహ్మణులకు ప్రాతినిధ్యం లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు బ్రాహ్మణులకు తగిన గుర్తింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా విజయవాడ విశాఖపట్నం తిరుపతి నగరాల్లో బ్రాహ్మణ నిర్మాణానికి సుమారు రెండు ఎకరాలు భూమిని కేటాయించాలని కోరారు. ఇటీవల అర్చకులపై జరుగుతున్న దౌర్జన్యాలు ప్రభుత్వం అరికట్టాలని బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఐదు లక్షల లోపు ఆదాయం ఉన్న ఆలయాల నిర్వహణ అర్చకులకు అనుమతిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బ్రాహ్మణులు సంఘటితంగా ఉండి రాజకీయాల్లో రాణించాలని పిలుపునిచ్చారు అదే విధంగా ఏ పార్టీ బ్రాహ్మణుల టికెట్ కేటాయించిన వారు విజయానికి ప్రతి బ్రాహ్మణుడు కృషి చేయాలని ఈ సందర్భంగా బ్రాహ్మణ మేధావులు పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లాచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ బ్రాహ్మణ అభ్యర్థికి బ్రాహ్మణ మేధావుల సమాఖ్య తమ పూర్తి మద్దతును ప్రకటించింది.శ్రీ వేద విజ్ఞాన పరిషత్ అధ్యక్షులు డివిఎస్ బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో బ్రాహ్మణ పెద్దలు చెరువు రామకోటయ్య, రామభద్రుడు తురగా శ్రీరామ్, ముళ్ళపూడి కోటేశ్వరరావు, వద్దాది ఉదయకుమార్, పుల్లబట్ల సూర్యనారాయణ మూర్తి, బలిజేపల్లి చక్రధర రావు, దేవరకొండరామకృష్ణ, వేమూరికిరణ్మయి, నండూరి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు. ఈరోజు జరిగిన తీర్మానాలను అన్ని పార్టీ నాయకులకు అందజేస్తామని శ్రీ వేద విజ్ఞాన పరిషత్ అధ్యక్షులు డివి ఎస్ బాల సుబ్రహ్మణ్యం తెలియచేశారు.

24వార్డులో గడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో కె.కె రాజు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 24వార్డు గాంధీనగర్-2 సచివాలయం 1086124 సీతమ్మధార TPT కాలనీ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నేడ్ క్యాప్ చైర్మన్ శ్రీ కె.కె రాజు గారు 24వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి గారితో కలిసి పర్యటించారు.ఈ కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ - ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు.

ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వము ఇలాంటి కార్యక్రమం చేపట్టలేదని, ప్రజలే ప్రజా ప్రతినిధులు దగ్గరకు వెళ్లి సమస్యలు చెప్పుకునే వారని కానీ ఇప్పుడు గౌరవ వై.యస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రజా ప్రతినిధులే గడప గడపకి వెళ్లి ప్రజలును కలుసుకొని వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో jcs మండల కన్వీనర్ కర్రి మురళి కృష్ణ రెడ్డి, అశోక్ రెడ్డి,24వార్డు సీనియర్ నాయకులు, సచివాలయం కన్వీనర్,గృహ సారథులు, గ్రామ పెద్దలు, వైస్రాయ్రీపీ సీనియర్ నాయకులు జీవీఎంసీ అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కళా వేదిక ఆర్టిస్ట్ మరియు ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా పుస్తక విడుదల కార్యక్రమం పూర్తి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలోని ద్వారకా నగర్‌లోని సెంట్రల్ లైబ్రరీ ఆడిటోరియంలో కళా వేదిక కళాకార్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కవి శ్రీ టివి నాగేశ్వరరావు (సాహి) రచించిన "సమాజ్ చైతన్య దీపికలు" పుస్తక విడుదల కార్యక్రమం ముగిసింది! కార్యక్రమానికి డాక్టర్ నండూరి రామ కృష్ణ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ సూర్యారావు హాజరయ్యారు. విశాఖపట్నంలో తన గుర్తింపు తెచ్చుకున్న డాక్టర్ సూర్యారావు!

ఈ సందర్భంగా జరిగిన సభలో సూర్యారావు ప్రసంగిస్తూ ఈనాడు నగరంలో పేరెన్నికగన్న రచయితలున్నారు! అప్పుడప్పుడు ఏదో ఒకటి రాస్తూనే ఉండేవాళ్ళు! రాబోయే తరానికి సాహిత్యం పట్ల ఆసక్తి పెరగాల్సిన అవసరం ఉందన్నారు. సెప్టెంబర్ 3న సాయంత్రం 6:00 గంటలకు మేం రచించిన పుస్తకాన్ని ఇక్కడే ఆవిష్కరిస్తామని సభా అధ్యక్షుడు నండూరి రామకృష్ణ తెలిపారు! ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాజ్యసభ ఎంపి శ్రీ జివిఎల్ నరసింహారావు గారు హాజరయ్యారు! తెలుగు సాహిత్యంపై ప్రతి ఒక్కరికీ ఆసక్తి ఉండాలన్నారు! తద్వారా ఇది రాబోయే తరాలకు అవగాహన కలిగించే అంశంగా మారుతుంది! ఈ కార్యక్రమంలో గ్రేటర్ విశాఖ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు డాక్టర్ డి వెంకటే సూర్యారావు వివి కె సుబ్బారావు, భారత వికాస పరిషత్ అధ్యక్షులు వంకాయల సన్యాసి రాజు (తాతాజి), శ్రీ కనకమహా లక్ష్మి దేవస్థానం మాజీ అధ్యక్షులు 100 మందికి పైగా పాల్గొన్నారు.

శ్రీ మరిడి మాంబ అమ్మవారి ఉత్సవ కరపత్రాలను ఆవిష్కరించిన మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో కోట్టే వీధిలో వెలిసిన శ్రీ మరిడిమాంబ అమ్మవారు ఆలయ నూతన చైర్మన్ గా కోట్టే శ్రీనివాసరావు. ధర్మకర్తలు. అలం ప్రసాద్, కొరుకొండ వాసు, సీతా నూకరాజు,కోటయార్ నాగరాజు, లక్కిరప్పు స్వప్న, నిమిత్తరయ్యారు.

వీరిని రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అభినందించారు. సోమవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఈనెల 31 జరగబోవు శ్రీ మరిడిమాంబ అమ్మవారి పండగ మహోత్సవం కరపత్రాన్ని మంత్రి అమర్నాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పండగ రోజు ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలక్కుండా చర్యలు చేపట్టాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో. ఆనువత్తి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ రమ్మూర్తి, ఏవి రత్నకుమారి,మళ్ల బుల్లిబాబు, గొల్లవిల్లి శ్రీనివాసరావు, వైసీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి నూరిశెట్టి రమణ అప్పారావు,84 వ వార్డు ఇంచార్జ్, పట్టణ వైసిపి కార్యదర్శి కోరుకొండ రాఘవ, ఆలయ మాజీ చైర్మన్ అప్పికొండ రవిశంకర్, కేతిరెడ్డి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఎంవీపీ కాలనీ భద్రంపార్క్‌లో సీతారాముల కళ్యాణ ఉత్సవాలు ప్రారంభం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలోని ఎంవీపీ కాలనీలో గల భద్రంపార్క్ ఆవరణలో ఆదివారం ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు సీతారామ కళ్యాణ ఉత్సవం నిర్వహించారు. సనాతన హిందూ మతం ఆచారాల ప్రకారం ఈ కార్యక్రమం పూర్తయింది. ఈ కార్యక్రమంలో 500 మందికి పైగా దంపతులు పాల్గొని శ్రీరాముడు, సీతమాత ఆశీస్సులు పొందారు! ఈ కార్యక్రమాన్ని శ్రీ రామదూత్ హనుమాన్ భక్త మండలి అధ్యక్షులు శ్రీ కందాల వెంకట సత్య శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. హనుమత్ కోటి యజ్ఞంలో భాగంగా కోటి హనుమాన్ చాలీసా పారాయణం, రామకోటి పుస్తకాలు వ్రాయడానికి ప్రజలకు పుస్తకాలు కూడా పంచారు.

గత స్మృతులకు చిహ్నాలు ఛాయాచిత్రాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జీవితంలో మరుపురాని సన్నివేశాలను, గత స్మృతులను గుర్తుకు తెచ్చేవి ఛాయాచిత్రాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. వరల్డ్ ఫొటోగ్రఫీ డే సందర్భంగా వైజాగ్ ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్ స్థానిక విశాఖ మ్యూజియంలో ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను మంత్రి అమర్నాథ్ ఆదివారం తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫొటో జర్నలిస్టులు అత్యంత కఠినమైన పరిస్థితుల్లో కూడా విధులు నిర్వర్తిస్తూ సాహసోపేతమైన పరిస్థితుల మధ్య కీలకమైన ఫోటోలు కెమెరాలలో బంధించి బాహ్య ప్రపంచానికి తెలియజేస్తూ ఉంటారని అన్నారు. అంతేకాకుండా ప్రకృతి అందాలను ప్రజలందరికీ కళ్లకు కట్టినట్టు చూపించే ఫొటోగ్రాఫర్లు అభినందనీయులని అమర్నాథ్ అన్నారు. కాలంతో పాటు పోటీ పడుతూ ఎప్పటికప్పుడు వినూత్న ఛాయాచిత్రాలను ప్రజలకు ముందుకు తీసుకు వచ్చేందుకు ఫొటోగ్రాఫర్లు పడుతున్న శ్రమ మరువలేమని మంత్రి అమర్నాథ్ అన్నారు. విశాఖకు చెందిన ఫొటో జర్నలిస్టులు రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి అవార్డులను గెలుచుకోవడం మనందరికీ గర్వకారణం అని అన్నారు. ఇక్కడి ఫొటోగ్రాఫర్లు ప్రపంచ స్థాయిలో కూడా గుర్తింపు తెచ్చుకోవాలన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఫొటో జర్నలిస్టులకు ఎల్లవేళలా తన సహకారం ఉంటుందని మంత్రి అమర్నాథ్ భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా ఫొటోగ్రఫీలో అవార్డు సాధించిన వారిని మంత్రి అమర్నాథ్ సత్కరించారు. 26 మంది ఫొటో గ్రాఫర్ లు ఈ ఎగ్జిబిషన్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైజాగ్ ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు పివిఎన్ మూర్తి, కార్యదర్శి జ తిరుపతిరావు తో పాటు ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కె ఆర్ దీపక్, కే రామకృష్ణ, ఎస్కే రఫీ, రాజా , విజయ కుమార్, మురళి, శ్రీను, విశ్వేశ్వర్ రెడ్డి, రాజేష్ , వేణు, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘటన స్థలాన్ని పరిశీలించిన మంత్రి అమర్నాథ్

పాడేరు, (విశాఖ సమాచారమ్): పాడేరు ఘాట్ రోడ్లో ఆర్టీసీ బస్సు లోయలో పడిన ఘటన ప్రదేశాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి, ఏఎస్ఆర్ జిల్లా ఇన్చార్జి మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆదివారం సాయంత్రం పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును ఆర్టీసీ, పోలీస్ అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. ప్రమాద ఘటన తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దిగ్భ్రాంతికి గురై, వెంటనే ఘటన స్థలానికి వెళ్ళమని మంత్రి అమర్నాథ్ను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పాడేరు చేరుకున్న మంత్రి ప్రమాద స్థలాన్ని పరిశీలించి అనంతరం, జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను అమర్నాథ్ కోరారు. అవసరమైతే కేజీహెచ్ కు లేదా కార్పొరేట్ ఆసుపత్రుల కైనా క్షతగాత్రులను తరలించి వారు పూర్తిస్థాయిలో కోలుకునే విధంగా వైద్య సహాయం అందించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. అనంతరం మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ విశాఖ నుంచి పాడేరు వస్తున్న ఆర్టీసీ బస్సు ప్రమాదవశాత్తు లోయలో పడిందని, ఈ ప్రమాదంలో ఇద్దరు మరణించగా, మరొక వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయని తెలిపారు. తీవ్రంగా గాయపడిన నలుగురిని విశాఖ కేజీహెచ్ తరలించామని తెలియజేశారు. మృతుల కుటుంబాలకు 10 లక్షల రూపాయలు చొప్పున ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశించారని ఆయన చెప్పారు. అలాగే శాశ్వత అంగవైకల్యంతో కలిగిన వారికి 5 లక్షల రూపాయలు, గాయపడిన వారికి లక్ష రూపాయలు చొప్పున ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు అమర్నాథ్ తెలియజేశారు. పాడేరు ఘాట్ రోడ్డుపై ప్రమాదాలను నివారించేందుకు రవాణా శాఖ అధికారులతో సంప్రదించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. అలాగే ప్రమాద ఘటనపైవిచారణ జరిపిస్తామని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు.

జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలో సత్తా చాటిన సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు

పరవాడ, (విశాఖ సమాచారమ్): చెస్ బాక్సింగ్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఈ నెల 3 వరకు జరిగిన 11వ జాతీయ చెస్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో పరవాడ మండలం పి బోనంగి. లో గల సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు 12 మంది పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభకు అంతర్జాతీయ అథ్లెట్స్ క్రీడాకారుడు చింత ప్రతాప్ పాల్గొని చిన్నారులకు అభినందించారు. ప్రిన్సిపాల్ ఎస్. సీతలక్ష్మి మాట్లాడుతూ.డార్జీలింగ్ లో జరిగిన జాతీయ స్థాయి పోటీలలోఉత్తమమైన ప్రదర్శన కనబర్చిన మీ అందరు అంతర్జాతీయ స్థాయి లో కూడా ప్రతిభ కనబర్చుని అందుకు తగ్గ శిక్షణ ఇప్పించుటకు స్కూల్ యాజమాన్యం సిద్ధంగా ఉందని అన్నారు.

సంస్కృతి విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణిస్తు అన్ని రంగాలలో ప్రావీణ్యం సంపాదించడం అభినందనీయమని అన్నారు.

ఈ కార్యక్రమం లో సీఈఓ కె. నిశంత్. స్పోర్ట్స్ డైరెక్టర్ జి.మధుబాబుతో పాటు కోచ్ లు మనిష్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాంకు 214 వినతులు

విజయనగరం: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం ప్రజా వినతుల కార్యక్రమానికి 214 వినతులు అందాయి. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 145, ఆసుపత్రి సేవలకు సంబంధించి 04, తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించి 02, వైద్య ఆరోగ్య శాఖకు 05, పంచాయితీ శాఖకు 10, హౌసింగ్ 08, మున్సిపల్ 04, డి.ఆర్.డి.ఏ 11, గ్రామ వార్డు సచివాలయం శాఖకు 25 వినతులు అందాయి.

జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్ నాగలక్ష్మి, జే.సి. మయూర్ అశోక్, డి.ఆర్.ఓ గణపతి రావు, డిప్యూటీ కలెక్టర్ లు ఎం.లావణ్య, సులోచన రాణి పాల్గొని వినతులు స్వీకరించారు. ఆయా వినతులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు.

పేకాట శిబిరంపై దాడులు

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో గొంప గ్రామం లో పేకాట ఆడుతున్నారని పక్క సమాచారం తో రావికమతం సబ్ ఇన్స్పెక్టర్ ఉమా మహేశ్వరావు తన సిబ్బంది తో దాడులు నిర్వహించగా ముగ్గురు వ్యక్తులు ని మూడు ద్విచక్ర వాహనాలు ని 1700 వందల రూపాయలు నగదు ఒక సెల్ ఫోన్ ను స్వాదిన పరచుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు రావికమతం సబ్ ఇన్స్పెక్టర్ ఉమా మహేశ్వరావు తెలిపారు.గొంప గ్రామం కొండ మెట్ట వద్ద క్వారీ కీ వెళ్లే రహదారి పై పేకాట ఆడుతుండగా దాడులు చేసినట్టు తెలిపారు.

కొత్తకోట లో వాహనాల రికార్డు లు తనిఖీ చేస్తున్న పోలీసులు



రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలం లో మేజర్ పంచాయతీ కొత్తకోట లో శనివారం సాయంత్రం పాత టానా వద్ద హెల్మెట్, మరియు వాహనాలు కు సంబందించిన రికార్డు ను వచ్చి వెళ్లే వాహనాలు అపి పరిశీలించారు.ఈ సందర్భంగా లైసెన్సు, సంబందించిన పత్రాలు, హెల్మెట్ లేని వాహనాలు కు త్రిబుల్ రైడ్ చేస్తున్న వాహనాలు పై కేసు లు నమోదు చేస్తునట్లు ఏ ఎస్ ఐ. శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమం లో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక,క్రీడా, సాంస్కృతిక రంగాలకు పెట్టింది పేరు దిబ్బ వీధి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో దిబ్బవీధి అధ్యాత్మిక క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంలో జిల్లాలోనే పేరుగాంచింది మాజీ మంత్రి వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్ర రావు అన్నారు. శనివారం రాత్రి దిబ్బవీధి శ్రీ సీతారామ దేవస్థానం అధ్వర్యంలో ఎనిమిది లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రార్థన మందిరంను మంత్రి దాడి ప్రారంభించారు. ఆలయ చైర్మన్ దాడి భాస్కరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గన్న వీరభద్రరావు మాట్లాడుతూ సీతారామ దేవస్థానం కమిటీ ప్రార్థన మందిరాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. దేవస్థానం అనుబంధ సంస్థలైన శ్రీ గౌరీ నాట్యమండలి, శ్రీ గౌరీ బాలగణపతి క్రీడా సంఘం అధ్వర్యంలో సుమారు 40 సంవత్సరాలు పైగా క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ జిల్లాలో పేరొందిందని ఆయన అన్నారు. ఇటీవల కొబ్బరి తోటలో కళ్యాణ వేదికను నిర్మించిన దేవస్థానం ప్రార్థన మందిరం కూడా నిర్మించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ఎంతైనా అభినందనీయ మన్నారు. మహిళలు కూడా నిత్యం ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గన్న కార్పొరేటర్ పీలా లక్ష్మి సౌజన్య మాట్లాడుతూ దేవస్థానం అధ్వర్యంలో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. త్వరలో దెబ్బ వీధి ప్రధాన రహదారిలో సిమెంట్ రోడ్లు నిర్మించడానికి ప్రతిపాదనలు జరిగాయని త్వరలో అది కార్యరూపం దాలుస్తుందని అన్నారు. సీతారామ దేవస్థానం కమిటీ కొన్ని విజ్ఞప్తులు చేశారని వాటిని జీపీఎంసీ సమావేశంలో చర్చించి ఆమోదియోగ్యం కలిగేలా చూస్తానన్నారు. 81 వ వార్డు ఇంచార్జ్ పీలా రాంబాబు మాట్లాడుతూ సీతారామ దేవస్థానం కమిటీ సభ్యులకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దేవస్థాన మాజీ చైర్మన్ పివి జగన్ మోహన్ రావు మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు పేరున ప్రార్థన మందిరానికి విరాళం ఇచ్చి ఇందులో భాగస్వామ్యం అయినందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. కార్య క్రమంలో ప్రార్థన మందిరానికి విరాళాలు అందజేసిన విరాళా ధాతలందరినీ మాజీ మంత్రి వీరభద్రరావు చేతుల మీదుగా సత్కరించారు. ప్రార్థన మందిరం విరాళాధాతలు, పెతకం శెట్టి దిలీప్ కుమార్, కాంట్రేగుల నూక అప్పారావు, కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు కాంట్రేగుల అప్పారావు, ఆలయ ముఖ్య ప్రాత్నాహకుడు దొడ్డి వెంకట సత్యనారాయణ (బాబు), ఆలయ కోశాధికారి మద్దాల నూక జగదీశ్వరరావు, పాలకవర్గ సభ్యులు మద్దాల వరహా నూకేశ్వరరావు కొణతాల త్రినాథ , కొణతాల సీతారాం,పీలాగిరి, కొణతాల వరహా, తదితరులు పాల్గన్నారు. కార్యక్రమం సీనియర్ జర్నలిస్టు మద్దాల కృష్ణారావు స్వాగతంతోపన్యాసం చేశారు.

పిల్లవాని పాలెం లో 700 లీటర్లు నాటు సారా పులుపు ధ్వంసం

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో పిల్లవాని పాలెం గ్రామ సరిహద్దుల్లో బెల్లం పులుపులు ఊటలు ఉన్నాయని కచ్చితమైన సమాచారం మేరకు రావికమతం సబ్ ఇన్స్పెక్టర్ ఉమా మహేశ్వరావు తన సిబ్బంది మరియు సెబ్ సిబ్బంది తో దాడులు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా రావికమతం ఎస్ ఐ విలేకరుల తో మాట్లాడుతూ పిల్లవాని పాలెం గ్రామ సరిహద్దు ప్రాంతం లో బెల్లం పులుపులు ఉన్నాయని సమాచారం తో దాడులు నిర్వహించామని సుమారు 700లీటర్లు పులుపు ధ్వంసం చేసినట్టు ఎస్ ఐ తెలిపారు.అలాగే నాటు సారా తయారు చేసే వ్యక్తులు పరారు అయినట్టు తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా నాటు సారా తయారు చేసినట్టు అయితే తమకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యం గా ఉంచుతామన్నారు.ఈ దాడుల్లో కానిస్టేబుల్ వెంకటేష్, హెంగార్డ్ ఈశ్వరావు,ఎస్ బి సిబ్బంది శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలు ఆక్రమణ జరుగుతున్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న రెవిన్యూ సిబ్బంది

అరకులోయ, (విశాఖ సమాచారమ్): సోమవారం ఏపీ కాంగ్రెస్ పార్టీ అదివాసి వైర్ పర్సన్ మరియు అరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పాచిపెంట శాంతకుమారి మీడియా మిత్రులతో.మాట్లాడుతూ స్థానిక విజ్ఞాన భారతి పాఠశాల యాజమాన్యం వారు ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడం చాలా దుర్మార్గమని. కబ్జాకు గురి అవుతున్న స్థలము ఇక్కడ గిరిజనులు చాలామంది రాకపోకలు ఈ దారి కుండా కొనసాగిస్తున్నారు. అదేవిధంగా ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ కాలనీ.ఉంది మంచినీళ్లు సరఫరా కొళాయి గొట్టాలు కూడా ఇక్కడ ఉంది మరమ్మతుకు గురి అయితే గోడ కట్టడం వలన భవిష్యత్తులో చాలా ఇబ్బందికరంగా ఉంటుంది అరకు వ్యాలీ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి అవుతుంది. దీని మీద ఎందుకు నోరు మెదపటం లేదు స్థానిక పంచాయితీ సెక్రెటరీ. తహసిల్దార్. గౌరవ.సర్పంచు. ఎంపీటీసీ. ఎంపీపీ. జడ్పిటిసి.లు తక్షణమే స్పందించి. గిరిజన హక్కులు చట్టాలకు రక్షణగా బాధ్యత వహించాలని ఆక్రమణకు గురి అవుతున్న స్థలాలను కాపాడాలని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పాడేరు వారు. మరియు తహసిల్దార్ అరకు వ్యాలీ.వారు గిరిజన ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు దురాక్రమణ జరగకుండా 1/70 చట్టం పటిష్ఠంగా అమలు చేయాలి అన్ని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము లేనియెడల భారి ఆందోళన చేయడానికి సిద్ధంగా కాంగ్రెస్ పార్టీ.ఉంది అని ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో అదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీ తెలగంజ సోమేశ్వర రావు మండల నాయకులు.అరకు వేలి మండల అధ్యక్షులు బోయి. మోహన్ రావు. ఉప అధ్యక్షులు పాంగి. గంగాధర్. ఎస్టీ విభాగం మండల అధ్యక్షులు కే రఘురాం. ఉమెన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు ఎస్ బంగర రాజు. ఆఫీస్ ఇంచార్జి జె వెంకట బాబు. దుంబ్రిగుడ మండలం ఎస్టీ విభాగం అధ్యక్షుడు కే . జగన్నుదం.ప్రధాన కార్యదర్శి టి బిమరావు, మండల మహిళా అధ్యక్షురాలు జి.పద్మ, కన్ గుల్సన్. కోర్ర.మితుల.తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి పాస్ పోర్ట్ సేవా కేంద్రాన్ని పరిశీలించిన తిరుపతి ఎంపీ గురుమూర్తి

తిరుపతి: వినియోగదారులకి సరైన మౌళిక సదుపాయాలు లేవని ఫిర్యాదు అందుకొన్న ఎంపీ గురుమూర్తి నేడు తిరుపతి ఏఎఆర్ బైపాస్ రోడ్డు నందు ఉన్న పాస్ పోర్ట్ సేవా కేంద్రాన్ని పరిశీలించారు. పాస్ పోర్ట్ సేవా కేంద్రం వద్ద వేచియున్న వినియోగదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ప్రధానంగా పాస్ పోర్ట్ సేవా కేంద్రానికి విచ్చేస్తున్న వినియోగ దారులు బయట నిలుచుకొనేందుకు షెల్టర్ లేనందు వలన ఎండ ఎక్కువగా ఉన్నపుడు కొంత మంది సొమ్మొల్లి పడిపోయిన సందర్భాలు ఉన్నాయని వర్షాకాలంలో వినియోగదారుల తీసుకువచ్చే డాకుమెంట్స్ తడిచి వారు పలు ఇబ్బందులకు గురవుతున్నారని స్థానికులు ఎంపీ గురుమూర్తికి తెలియజేసారు.

పాస్ పోర్ట్ కార్యాలయ అధికారులతో చర్చించిన అనంతరం ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ తిరుపతి పాస్ పోర్ట్ సేవా కేంద్రం రాయలసీమ నాలుగు జిల్లాలకు విశిష్ట సేవలు అందిస్తుందని కాలనుగుణంగా రద్దీ విపరీతంగా పెరిగిందని అందుకు అనుగుణంగా మౌళిక సౌకర్యాలు మెరుగు పరచవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ విషయం గూర్చి పాస్ పోర్ట్ సేవా కేంద్రం అధికారుల దృష్టికి తీసుకు వెళ్లగా మరో వారం రోజులలో రీజనల్ పాస్ పోర్ట్ ఆఫీసర్, టీసీఎస్ అధికారులు సంయుక్తంగా పరిశీలించి తగు చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు. అవసరమైతే సమస్య పరిష్కారానికి కేంద్ర మంత్రిత్వ శాఖను సంప్రదిస్తామని ఎంపీ గురుమూర్తి తెలియజేసారు.

ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి సమస్యలు పరిష్కారం చేయాలి

విజయనగరం: జగనన్నకు చెబుదాంలో మునిసిపాలిటీల పరిధిలో వచ్చిన పలు ప్రజా వినతుల పరిష్కారంపై ఆయా ప్రత్యేక అధికారులు అన్ని శాఖలతో సమావేశమై సమన్వయంతో, ప్రజలు సంతృప్తి చెందే రీతిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. రెవిన్యూ, మునిసిపల్, పోలిస వంటి పలు శాఖలు ఉమ్మడిగా పరిష్కరించాల్సిన సమస్యలు ఆయా శాఖల అధికారులు ప్రత్యేకాధికారి ఆధ్వర్యంలో కలసి చర్చించి ఏవిధమైన పరిష్కారం చేయాలో నిర్ణయించాలని సూచించారు. జగనన్నకు చెబుదాంలో పరిష్కరించిన వినతుల పరిష్కారం చేసిన విధానంపై గత వారంలో ఆయా అర్జీదారుల నుంచి అసంతృప్తి వ్యక్తమైన వినతులపై జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ జిల్లా అధికారులతో సోమవారం సమీక్షించారు. గృహనిర్మాణం, పంచాయతీరాజ్, మండలపరిషత్, పురపాలక శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, విద్యుత్ పంపిణీ సంస్థ, పోలిస శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, రిజస్ట్రేషన్ల శాఖ, విభిన్న ప్రతిభావంతుల శాఖ, రెసిడెన్షియల్ పాఠశాలల సొసైటీ, ఇంటర్మీడియెట్ బోర్డు, విద్యా, జలవనరుల శాఖ పరిధిలో అసంతృప్తి వ్యక్తమైన వినతులపై సమావేశంలో సమీక్షించారు.

సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతిరావు, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు ఎం.లావణ్య, సులోచన రాణి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులు సమస్యలు పరిష్కారించాలి

22 న సిడిఎంఎ విజయవాడ కార్యాలయం ఎదుట ధర్నాజయప్రదం చేయండి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మున్సిపల్ శాఖలో 60 ఏళ్ళు పూర్తిచేసుకున్న ఇంజనీరింగ్, పారిశుధ్య కార్మికుల స్థానంలో వారి కుటుంబసభ్య లను తీసుకోవాలని ఎఐటియుసి జిల్లాకన్వీనర్ కోన. లక్ష్మణ డిమాండ్ చేశారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని విజయవాడ సిఎండిఏ కార్యాలయం ఎదుట మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.

మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులను పర్మనెంట్ చేస్తామన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట తప్పి మడమ తిప్పారని విమర్శించారు. కార్మికుల పక్షాన నమ్మె చేపట్టి ఏడాది దాటినాఏఒక్క సమస్యపై కూడా సీఎం జగన్ స్పందించలేదని దుయ్యబట్టారు. కార్మికుల సమస్యలపై అర్జీలు తీసుకొని 50 రోజులు దాటినా కార్మికుల ఏఫ్, ఈఎస్ఐ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. పర్మినెంట్ కార్మికుల జి పి ఎఫ్ భాతాలు తెరవలేదని, కరోనా విపత్తులో ప్రాణాలకు తెగించి మరణిస్తే ఇంతవరకు వారి కుటుంబానికి ఎక్స్గ్రేషియా ఇవ్వకపోవడమేకాకుండా సంతాపాన్ని సైతం ప్రకటించక పోవడం అవమానించడమే. నన్నూరు. క్లాప్ డ్రైవర్లకు కనీస వేతనం 18,500 ఇవ్వాలన్నా కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రాంతీయ కార్యాలయాల్లోనే పిఎఫ్ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరినా పిసిపించు కునే నాథుడే కరువయ్యాడని విమర్శించారు.ఆగస్టు 22 న విజయవాడ సిడిఎంఎ కార్యాలయం ఎదుట ధర్నాకు కార్మికులు పెద్ద ఎత్తున విజయ వాడకు కదలిరావాలని పిలుపునిచ్చారు.

ఘనంగా సుందరపు విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యలమంచిలి నియోజకవర్గ ఇంచార్జ్ సుందరపు విజయ్ కుమార్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆదివారం నాడు రాంబిల్లి మండలం హరిపురంలో గల నియోజకవర్గ పార్టీ ప్రధాన కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలుపురు నాయకులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా అలుపెరుగని ఉత్సాహంతో తనను నమ్ముకున్న నియోజకవర్గ ప్రజలకు,పార్టీ కార్యకర్తలకు తమ కష్టంలో తోడుగా ఉంటున్నారని ఆయన సేవలను కొనియాడారు.అనంతరం సుందరపు విజయ్ కుమార్ అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయం సాధించాలని కోరుకుంటున్నామన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు జనసైనికులు పాల్గొన్నారు.

గాన్నే ఇంజనీరింగ్ కళాశాలలో 24న మెగా జాబ్ మేళా

పరవాడ, (విశాఖ సమాచారమ్): జివియంసి 85 వ వార్డు పరిధిలో స్థానిక గొన్నా ఇంజనీరింగ్ కళాశాలలో గొన్నా విద్య సంస్థ వ్యవస్థాపకుడు కీ!శే! జి బి నాయుడు 48వ జయంతి సందర్భంగా మెగా జాబ్ మేళాను ఈనెల 24 గురువారం 9గం లకు మెగా జాబ్ మేళా ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ మేళాలో వివిధ 13 రకాల కంపెనీలు పాల్గొంటాయని, అసక్తి గల 10వ తరగతి, ఐటిఐ, డిప్లమా,ఇంటర్, డిగ్రీ, పీజీ ,ఎంబీఏ, నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళా ఇంటర్వ్యూలో పాల్గొంటారని గొన్నా ఇంజనీరింగ్ కళాశాల జనరల్ సెక్రటరీ గొన్నా హేమచంద్ నాయుడు తెలిపారు.

ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మలేరియా వంటి వ్యాధులకు దోమలే కారణమని సర్ రోనాల్డ్ రాస్ అనే శాస్త్రవేత్త 1897 ఆగస్టు 20వ తేదీన కనిపెట్టిన సందర్భంలో ప్రతి సంవత్సరం దోమల దినోత్సవంను జరుపుతూ ఉంటారని శ్రీ గురబాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. చంద్రశేఖర్ అన్నారు. ప్రపంచ దోమల దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల జంతు శాస్త్ర విభాగం సోమవారం నాడు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ చంద్రశేఖర్ దోమలను అరికట్టడం ద్వారా దోమల ద్వారా వ్యాప్తి అయ్యే అనేక ప్రమాదకర వ్యాధులను నివారించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సోమలింగంపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధుల వ్యాప్తి, నివారణ మార్గాల గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఏ. అర్జున అప్పారావు,కె. సుజాత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి. చిట్టిబాబు ఏఎన్ఎం కుమారి, ఆశా వర్కర్లు పద్మ, గుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా నుండి ఓటు తొలగించబడితే ఓటరుకు అప్పీల్ చేసుకునే అవకాశం

విజయనగరం: ఓటర్ల జాబితా నుండి ఓటు పొరపాటున తొలగించబడితే ఓటరుకు అప్పీల్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి ఒక ప్రకటన లో తెలిపారు. పౌర చట్టం 1950, సెక్షన్ 24 ప్రకారంగా జిల్లా ఎన్నికల అధికారి కి అప్పీల్ చేసుకోవచ్చు నని, లేదా ఫారం 6 ద్వారా సంబంధిత ఈ.ఆర్.ఓ వద్ద ఓటు నమోదు చేసుకోవచ్చు నని తెలిపారు. ప్రస్తుతం ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ జరుగుతున్నందున ఈ సమయం లో బి.ఎల్.ఓ ద్వారా కూడా ఓటు నమోదు చేసుకోవచ్చు నని స్పష్టం చేసారు.

22న విజయవాడ ధర్నా నేపథ్యంలో ముందస్తు నిర్బంధం

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ 22న విజయవాడ సీఎంఢీఏ కార్యాలయం ఎదుట మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తల పెట్టిన ధర్నాకు వెళ్లనీ ఉద్దేశ్యంతో సోమవారం నాడు జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాస్ ను యలమంచిలో ఆయన ఇంటి వద్ద ముందస్తు నిర్బంధించారు. ఈ సందర్భంగా ఏసుదాస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులపై నిర్బంధాలేమి కూడా పొరాటాలను ఆపలేవ్వనారు.ప్రభుత్వం ఇటువంటి చర్యలు కన్నా కార్మిక, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని హితవు పలికారు.అవుట్ సోర్సింగ్ కార్మికులందరిని పర్మనెంట్ చేయడంతో పాటుగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు.

స్పందనకు 266 దరఖాస్తులు ఫిర్యాదులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు వేగంగా సమాధానాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులు ఫిర్యాదులు స్వీకరించారు. అర్జీ దారులకు స్పష్టమైన, క్లుణ్ణమైన సమాధానాలు సకాలంలో ఇవ్వాలన్నారు. కలెక్టర్ తో పాటుగా జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి. స్మరణ్ రాజ్, డి ఆర్ డి ఏ పిడి బి. లక్ష్మీపతి కూడా దరఖాస్తులను స్వీకరించారు. ఈరోజు స్పందన కార్యక్రమానికి 266 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గుజరాత్ హైకోర్టులో ఏం జరుగుతోంది ?

మన దేశంలో కింది కోర్టులు ఇచ్చిన తీర్పుల్ని సవరించి పైకోర్టులు తీర్పులు ఇవ్వడం చూస్తూనే ఉన్నాం. అలాగే కింది కోర్టులు ఇచ్చిన తీర్పుల్ని సమర్థిస్తూ పైకోర్టులు ఉత్తర్వులు ఇవ్వడం కూడా చూశాం. కానీ గుజరాత్ హైకోర్టు మాత్రం గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు భిన్నంగా మరో తీర్పు ఇచ్చి వివాదంలో చిక్కుకుంది. ఈ వ్యవహారం కాస్తా సుప్రీంకోర్టులో విచారణకు రావడంతో అత్యున్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

ఇంతకీ ఏం జరిగిందంటే...ఓ అత్యాచార బాధితురాలు తన గర్భాన్ని తొలగించుకోవడానికి అనుమతి కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన గుజరాత్ హైకోర్టు దీన్ని తోసిపుచ్చింది. దీనిపై ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం పలు కీలక అంశాల్ని ప్రస్తావించింది. ముఖ్యంగా గతంలో తాము చేసిన తీర్పుకు వ్యతిరేకంగా గుజరాత్ హైకోర్టు తీర్పు ఇవ్వడాన్ని తీవ్రంగా తప్పుబట్టింది.

గుజరాత్ హైకోర్టులో ఏం జరుగుతోందని ఈ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రశ్నించింది. భారతదేశంలోని ఏ కోర్టు కూడా ఉన్నత న్యాయస్థానం ఆదేశాలకు వ్యతిరేకంగా ఉత్తర్వులు ఇవ్వదు. ఇది రాజ్యాంగ తత్వశాస్త్రానికి కూడా విరుద్ధమని జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. రేప్ బాధితురాలు గర్భం తొలగించుకోవడానికి గుజరాత్ హైకోర్టు నిరాకరించడంపై సుప్రీం ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తం చేసింది.

గుజరాత్ ప్రభుత్వం తరపున వాదిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. కేవలం క్లరికల్ ఎర్రర్ సరిదిద్దేందుకే హైకోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసిందని సుప్రీంకోర్టుకు తెలిపారు. హైకోర్టు గత ఆదేశాల్లో క్లరికల్ లోపం ఉందని, అది తాజాగా పరిష్కరించినట్లు పేర్కొన్నారు. ఇది కేవలం అర్థాన్ని వల్లెగన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ ఆదేశాలు వెనక్కి తీసుకోవాలని హైకోర్టును కోరతామన్నారు. దీనిపై మండిపడిన సుప్రీంకోర్టు.. అత్యాచార బాధితురాలి పిటిషన్ పై నిర్ణయం తీసుకోవడంలో హైకోర్టు చేసిన జాప్యంతో ఆమె విలువైన సమయం వృథా అయిందని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. హైకోర్టు అలసత్వాన్ని తప్పుబడుతూ సుప్రీం కోర్టు గుజరాత్ ప్రభుత్వంతో పాటు ఇతరులకూ నోటీసులు జారీ చేసింది.

స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం అందించాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో అందిన వినతులపై ప్రత్యేకంగా దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం, స్పందన సమావేశ మందిరంలో జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు డా. కృతికాశుక్లా..జాయింట్ కలెక్టరు ఎస్.ఇలక్కియ, డీఆర్‌వో కె.శ్రీధర్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డీఎస్ సునీత డీఆర్డీఎ పీడీ కె. శ్రీరమణి, పౌరసరఫరాల డీఎం డి.పుష్పమణిలతో కలిసి హాజరయ్యారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, పరిష్కరించవలసిందిగా ఆయా శాఖల అధికారులను కలెక్టరు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం-366 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కృతికాశుక్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున ఈ కార్యక్రమంలో అందిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం అందించాలన్నారు. అధికారులు ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి గడువులోపు పరిష్కరించాలన్నారు. అర్జీదారుల సమస్యకి సంబంధించిన ఫోటోలను పరిష్కార నివేదికకు జత చేయాలని కలెక్టరు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో పాలనలో సమూల మార్పులు

పాడేరు, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ పాలనలో గ్రామ సచివాలయ వ్యవస్థ సమూల మార్పులను తీసుకొచ్చిందని పాడేరు శాసనసభ్యులు శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. పాడేరు మండలం వంట్లమామిడిలో సోమవారం ఆమె గ్రామ సచివాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థతో ప్రజలకు పాలన మరింత చేరువైందన్నారు. ఏ పనికైనా మండల నియోజకవర్గ స్థాయి అధికారులతో మాట్లాడితే తప్ప జరగని పరిస్థితుల నుంచి మీ గ్రామంలోనే సచివాలయాల్లో పరిష్కరించే వ్యవస్థను సీఎం జగన్ గారు తీసుకొచ్చారన్నారు. నమస్య ఏదైనా పరిష్కారానికి సచివాలయ వ్యవస్థ వేదికని తెలిపారు. ఇటువంటి వ్యవస్థను తీసుకువచ్చిన ముఖ్యమంత్రి వలన వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అవినీతి లేని పారదర్శకమైన పాలన సచివాలయం వ్యవస్థతోనే సాధ్యమైందని చెప్పేందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాంగి రాంబాబు, దేవాపురం సర్పంచ్ కిలో పరమేశ్వరి, సలుగు ఎంపీటీసీలు మీనా, గంగరాజు, సర్పంచ్ గెమ్మిలి అప్పలకొండ, సర్పంచ్ వణుగు బసవన్న దొర, కొర్ర మంగమ్మ, ఎంపీటీసీలు కొత్తూరు నరసింహమూర్తి, లకే రామకృష్ణ పాత్రుడు, పి ఎస్ ఎస్ చైర్మన్ నుర్మని మత్స్య కొండంనాయుడు, నాయకులు మినుముల కన్నాపాత్రుడు, కృష్ణం నాయుడు, గంగరాజు, కిల్లో రవి, వేముల గోపి, పాతురాజు, దశమూర్తి, పాస్టర్ బాబూరావు మండల వైస్ ప్రెసిడెంట్ పి.సత్యనారాయణ, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రాధాన్యత భవనాలు త్వరితగతిన పూర్తి చేయాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మీటింగ్ హాల్లో జరిగిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రాధాన్యతా భవనాలైన రైతు భరోసా కేంద్రాలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్ లు, వెల్నెస్ సెంటర్లు, డిజటల్ లైబ్రరీస్ నిర్మాణాలలో అలసత్వం సహించేది లేదని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు, మండలాల వారి భవన నిర్మాణాల ఆలస్యానికి గల కారణాలను అడిగి తెలుసుకొని పరిష్కారాలను సూచించారు. భవన నిర్మాణాలకు పురోగతికి సంబంధించి సమాచారాన్ని ప్రతిరోజు తెలియజేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో అనకాపల్లి,నర్సీపట్నం ఈఈ లు కే.శ్రీనివాసరావు, వి నాగేష్ బాబు మరియు డి.ఈ , ఏఈలు పాల్గొన్నారు.

ఈ నెల 25 న అరకువ్యాలి లో జాబ్ మేళా



పాడేరు, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ,జిల్లా ఉపాధి కార్యాలయం మరియు సీ డా ప్ సంయుక్త ఆధ్వర్యం లో గవర్నమెంట్ ఐ.టి.ఐ కాలేజ్ ,అరకు వ్యాలీ నందు ఈనెల 25వ తేదీన (శుక్రవారం) ఉదయం 10గం.ల నుండి సాయంత్రం 3గం.ల వరకు 10 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జి. ప్రశాంత్ కుమార్,జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, APSSDC తెలిపారు.ఈ యొక్క లిమెగా జాబ్ మేళా గోడ పత్రికను పాఠశాల విద్య కమిషనర్ సురేష్ కుమార్ , ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్, సొరబ్ గౌర్ ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్, కలెక్టర్ సుమిత్ కలెక్టర్ ఆఫీస్ నుండి విడుదల చేసారు.

కావున జిల్లాలోని 18 సం,, నుండి 30సం,, మధ్య గల ఇంటర్మీడియట్, డిప్లొమా ,డిగ్రీ , బి.టెక్ మరియు ఆపై చదువు పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశం వినియోగించుకోవాలి అని జిల్లా కలెక్టర్ కోరారు. ఇంటర్వ్యూ కు బయో డేటా,ఆధార్ కార్డు మరియు సరిఫికేట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు . ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం 10,000/- నుండి 30,000 వరకు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగ పరుచుకోవాలని కోరడం జరిగినది.మరిన్ని వివరములకు www.apssdc.in లేదా 9491786463, 6304634447 నెంబర్లను సంప్రదించగలరు.

కులవృత్తులవారికీ, చిరు వ్యాపారులకు రుణాలు మంజూరుకు కృషిచేస్తున్న గాడి వెంకట్

కాకినాడ, (విశాఖ సమాచారమ్): 41 డివిజన్ లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే శ్రీ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ఆదేశాల మేరకు వైకాపా నాయకులు గాడి వెంకట్ ప్రతి రోజూ పలు వీధుల్లో పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించడం జరుగుతుంది.

ఈ సందర్భంగా మల్లయ్య అగ్రహారం వీధి వర్తకులు , వెంకటనారాయణ వీధిలో చిరు వ్యాపారులు మరియు చేతి వృత్తులవారికి సీఎం స్వనిధి, జగనన్న తోడు పథకం. ద్వారా బ్యాంకు రుణాలు మొదటి విడతగా రూ 10వేలు ,రెండో విడతగా రూ 20వేలు తీసుకున్నవారు మూడో విడత రూ 50వేలు బ్యాంకు రుణాలు మంజూరు దరఖాస్తు చేసుకునేందుకు మున్సిపల్ కార్పొరేషన్

మెప్మా రిసోర్స్ పర్సన్స్ ద్వారా సంప్రదించి బ్యాంకు రుణాలు పొందాలని వివరించడం జరిగింది .

ఇప్పటి వరకు కులవృత్తులవారికి , చిరు వ్యాపారులకు 10వేలు, 20వేలు రుణాలు మంజూరుకు కృషి చేసిన బ్యాంకు మేనేజర్లకు, ఉద్యోగులకు , మెప్మా రిసోర్స్ పర్సన్స్ వారికి

గాడి వెంకట్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు ,చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

శాస్త్రాధ్యయనంతో కూడిన వృత్తికి ప్రాధాన్యత

కాకినాడ, (విశాఖ సమాచారమ్): పురోహిత రంగంలో వంశపారంపర్యంగా వస్తున్న ఆచార వ్యవహారాలన్ని నేటి తరానికి అర్థమయ్యేవిధంగా మధ్వశాస్త్రాధ్యనంతోకూడిన వృత్తికి ప్రాధాన్యత ఇవ్వడంద్వారా మధ్వమతానికి సేవ చేసినవారవుతారని సుధాపండితులు పండిత హిందూపూర్ విజయసింహాచార్ అన్నారు. ఆంధ్రమధ్వసమాఖ్య ఆధ్వర్యంలో అధికమాస సందర్భంగా అర్చక పురోహితుల సన్మాన కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న విజయసింహాచార్ మాట్లాడుతూ పౌరోహిత్యం ఎంతో విశిష్టమైనదని ప్రజలకు పీటిపట్ల అర్థమైయ్యే విధంగా వివరించడంతోపాటు వాటికి సంబంధించిన మధ్వశాస్త్ర విషయాలనుకూడా వివరించినట్లైతే ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. తొలిసారిగా నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాన్ని ఆచరణలోకి తీసుకురావడంద్వారా మధ్వమత ఔనత్యాన్నికూడా అవగాహన చేసుకోవడానికి ఎంతో ఏలుకలుగుతుందని చెప్పారు. పండితులతో అనుసంధానం కలిగేవిధంగా కార్యక్రమాన్ని రూపొందించడంలో సమాఖ్య లక్ష్యం తప్పక నెరవేరుతుందని అభినందించారు. ఉత్తరాధి మఠాధీపతులు శ్రీ సత్యాత్మ తీర్థస్వామిజికూడా జ్ఞాన యజ్ఞ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ స్థానిక పురోహిత అర్చకులనుకూడా భాగస్వామ్యం చేయడానికి గుర్తుచేసారు. గురువుల ఆశయాలు, ఆదేశాలు, ఆజ్ఞలను గృహస్తులచే ఆచరింపచేయడానికి ప్రత్యేకదృష్టి పెట్టాల్సిందిగా సూచించారు. జ్ఞాన యజ్ఞకార్యక్రమ నిర్వహణలో మఠ సుధా పండితులు పాల్గొనే కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిందిగా అర్చక పురోహితులను కోరారు. దీనిద్వారా జ్ఞానయజ్ఞ కార్యక్రమ ప్రయోజనాలు సామాన్యునికి అందుబాటులోకి తీసుకురావడానికి జరిగే ప్రయత్నాలు విశేష ఫలితాలు ఇస్తుందన్నారు. నిత్య కర్మల ఆచరణకుకూడా ప్రాధాన్యత కల్పిస్తూ మధ్వమత ఆశయాలకు అందరూ అంకితమయ్యేల కృషిచేయాల్సిందిగా కోరారు.

పురోహిత రంగంలో విశేష కృషిచేస్తున్న జయతీర్థ విద్యాపీఠ పూర్వవిద్యార్థి యాతగిరి మధ్వేషను ఆంధ్ర మధ్వసమాఖ్య కమిటీ అధ్యక్షులు రాచూరి రాఘవేంద్రస్వామి, ప్రధాన కార్యదర్శి కాకులపర్వు భరణి కుమార్, కార్యదర్శి కందాళ నరసింహారావు, కోశాధికారి రాచూరి కళ్యాణ్ ప్రభుతులు దుశ్శాలువాతో సత్కరించి రజత జ్ఞాపికను అందజేసారు.

పురస్కార గ్రహీత యాతగిరి మధ్వేష మాట్లాడుతూ తాను బెంగళూరు జయతీర్థ విద్యాపీఠంలో విద్యను అభ్యశించడంద్వారా మధ్వసంస్కార సాంప్రదాయాలను పూర్తిగా అవగాహన చేసుకోగలిగానని అన్నారు. విద్యాజ్ఞానాన్ని అందించిన ప్రముఖ పండితులు విద్యాపీఠ ఉపకులపతి గుత్తల్ రంగాచార్, ప్రిన్సిపాల్ సత్యజ్ఞానాచార్ కట్టి, ప్రత్యేక అధికారి విద్యాదీశాచార్ గుత్తల్ ప్రభుతుల శిక్షణలో పొందడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అధికమాస సందర్భంగా నెలరోజులపాటు హోమాలు, ప్రత్యేక పూజలు, మధ్వగృహస్తులు మరియు భక్తుల సహకారంతో నిర్వహించ గలిగానని అందుకు స్వరూపోద్ధారకులైన శ్రీ సత్యాత్మతీర్థ స్వామిజి ఆశీర్వదనమే కారణమన్నారు మధ్వమత ప్రచార కార్యక్రమాలను మరింతగా నిర్వహిస్తానని చెప్పారు.

కార్యక్రమంలో సుధాపండితులు సుమంతాచార్ విజయవాడ, చట్టి హనుమంతరావు, సారంగి ఆదిత్య, నేపతి రవీంద్ర, చిల్లరిగి అన్నాజి, చిల్లరిగి హనుమంతాచార్, కృష్ణ ద్వైపాయణ, బారురమణారావు, రాచూరి శేషగిరిరావు, డా. యాతగిరి పరశురామ్, రాచూరి సాయితోపాటు అధిక సంఖ్యలో మాధ్వగృహస్తులు పాల్గొన్నారు.

పెద్దేరు రిజర్వాయర్ కాలువకు మరమ్మతులు

రావికమతం, (విశాఖ సమాచారమ్): పెద్దేరు రిజర్వాయర్ కాలువ మరమ్మత్తులకు గురి కావడంతో కవగుంట, చిన్నపాచిల, బుడ్డి బంద, పొంగలిపాక, శివరాంపురం తదితర గ్రామాలకు చెందిన ప్రజలు మరమ్మతులకు గురైన ప్రాంతాలకు మరమ్మతులను చేపట్టారు. కవగుంట సర్పంచ్ దాసరి సూర్య కుమార్ వరహాలు, చినపాచిల సర్పంచ్ కోమటి శంకర్రావు, పొంగలిపాక సర్పంచ్ నాయన సత్తిబాబు, ఉప సర్పంచ్ భాస్కరరావు, రిజర్వాయర్ కాలువ సూపర్వైజర్ నాగేశ్వరరావు సారధ్యంలో ఆయా గ్రామాలకు చెందిన రైతులు అవరువాడ సమీప ప్రాంతాలకు చేరుకొని పుట్పాత్ బ్రిడ్జిలను గుర్తు తెలియని వ్యక్తులు గునపాలతో పొడిచి కన్నాలు పెట్టడం వలన నీరు చివర ప్రాంతాలకు రాని పరిస్థితి నెలకొంది. దీంతో కవగుంట, పొంగలిపాక, చినపాచిల గ్రామపంచాయతీలకు చెందిన సుమారు 100 మంది రైతులు కాలువ పైకి వెళ్లి ఆయా గ్రామాల పెద్దలు ఏర్పాటు చేసిన సిమెంటు, పిక్క, ఇసుకతో, కాంక్రీట్ వేసి గుంతలను పూడ్చడం జరిగింది. ఆవురువాడ నుంచి రిజర్వాయర్ వరకు పలు చోట్ల రైతులు దొంగచాటుగా గండీలు కొట్టడంతో పూర్తిగా చివర వరకు నీరు రాని పరిస్థితి నెలకొంది అని కవగుంట, పొంగలిపాక, చిన్నపాచుల గ్రామాల సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే అక్కడకు వచ్చిన రైతులందరికీ భోజన ఏర్పాట్లు కూడా ఆయా గ్రామాలకు చెందిన పెద్దలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గండీలు పూడ్చడానికి అవసరమైన సామాగ్రి సిమెంటు, ఇసుక, రెండు ట్రాక్టర్ల పిక్క, సుమారు వందమంది రైతులతో కలసి బుధవారం ఈ మరమ్మత్తు పనులను చేపట్టడం జరిగింది. అయితే ఎండలు మెండుగా కాయడం, వర్షాలు పడకపోవడం వలన వరి నాటు పూర్తిగా ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. రిజర్వాయర్ కాలువ నీరు చివరి వరకు రాకపోవడంతో ఇటు పొంగలి పాక కవగుంట, చినపాచిల పంచాయతీల ప్రజలు యొక్క వేలాది ఎకరాలలో నాట్లు వేసుకున్న వరి సాగు పూర్తిగా ఎండకు మాడిపోయే పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రిజర్వాయర్ కాలువ నీరును రైతులకు ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా కింద స్థాయి వరకు సిబ్బంది అందించాల్సి ఉండగా, ఆ దిశగా పని జరగకపోవడం చాలా విచ్చురంగా ఉందన్నారు. రైతులు, ఆయా గ్రామాల సర్పంచులు సొంత డబ్బులు పెట్టుకొని ప్రభుత్వ కాలువను మరమ్మత్తు చేయించుకోవడం ఎంత వరకు సమంజసమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏడాది రైతులకు నీరు అందించే సమయంలో రిజర్వాయర్ నుంచి కింద ప్రాంతాలకు వచ్చే వరకు ఎక్కడా మరమ్మతులు లేకుండా చూడాల్సిన ఇరిగేషన్ సిబ్బంది దాని వంక చూడకపోవడం వలన ఇటువంటి పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే నైట్ వాచ్మెన్లు ఉన్నప్పటికీ కాలవను ఆటంకపరిచిన వ్యక్తులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వలన, ఎవరికి సచ్చినట్లు వారు కాలవపై స్వైర విహార చేయడం వలన అనేకమంది రైతులు నష్టపోతున్నారు అన్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు సిబ్బంది కాలవకు సంబంధించిన అస్తులపై ఇతరులు ఎవరూ పెత్తనం చెలాయించకుండా బాధ్యత వహించాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా రైతాంగానికి నీరు అందించే దిశగా పని చేసినట్లయితే కొంతమేర రైతులు ఊపిరి పీసుకునే అవకాశం ఉంటుందని అంటున్నారు. ఈ కార్యక్రమంలో చెప్చం చిన్న నాగరాజు, చేపూరి శేషు, కొప్పాన రాము, సాసుబిల్లి నాగరాజు, ఏరుకు నాయుడు, భాస్కర రావు మొదలగు రైతులు పలువురు పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితురాలికి పిఏం సహాయ నిధి అందించిన ఎంపీ సత్యవతి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి మండలంలోని గొలగాం గ్రామానికి చెందిన సాలపు రెడ్డి రమణమ్మ రొమ్ము క్యాన్సర్‌తో బాధ పడుతూ హెూమియో బాబా క్యాన్సర్ హాస్పిటల్ నందు చికిత్స నిమిత్తం పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ ని ఆర్థిక సహాయం కొరకు గతంలో కలవడం జరిగింది. ఈ మేరకు ఎంపీ సత్యవతి స్పందించి పీఎం సహాయ నిధుల నుండి మూడు లక్షల రూపాయలు చెక్కు మంజూరు చేయడం జరిగినది. చెక్కును పార్లమెంట్ సభ్యురాలు వారి క్యాంపు కార్యాలయములో సాలపురెడ్డి రమణమ్మ కుటుంబ సభ్యులకి అందజేయడం జరిగింది. త్వరితగతిన స్పందించి సహాయాన్ని అందించిన పార్లమెంట్ సభ్యురాలు సత్యవతమ్మకి ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



అంగరంగ వైభవంగా ముత్యాల సతీష్ జన్మదిన వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు తనయుడు ముత్యాల సతీష్ (సంజూ బాబు) పుట్టినరోజు వేడుకలు సోమవారం పట్టణంలోని నరసింగరావు పేటలో గల వారి స్వగృహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సతీష్‌ను పూలమాలలతో, పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు వేడుకలలో భాగంగా కోలాటం, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా అనకాపల్లి నూకాంబిక అమ్మవారి ఆలయానికి కుటుంబ సమేతంగా వెళ్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆ తరువాత అనకాపల్లి ఉపకారాగార కేంద్రంలో ఖైదీలకు పళ్ళు, రొట్టెలతో పాటు ప్యానులు వితరణ చేశారు. అనంతరం నెహ్రూ చౌక్ వద్ద నుండి, సంజయ్ యువసేన సభ్యులు ఆధ్వర్యంలో, 200 బైకులు ర్యాలీతో, ముత్యాల వెంకటేశ్వర రావు నివాసం వద్దకు చేరుకున్నారు. ముత్యాల వెంకటేశ్వర రావు కుటుంబం సభ్యులు అభిమానుల సమక్షంలో సతీష్ బాబు కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, అభిమానులు, యువ సేన సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించండి

పాడేరు, (విశాఖ సమాచారమ్): బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలని పాఠశాల విద్యా కమిషనర్ సురేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్, కెజిబివి అధికారులు, ఐటిఐ ప్రిన్సిపాల్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజుల్లో పూర్తి స్థాయిలో జె.వి.కె కిట్లు విద్యార్థులకు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు పాఠశాలలకు రాకుండా హాజరు నమోదు చేస్తున్నారని, విద్యార్థులు పాఠశాలకు రాకపోయినా కొన్ని చోట్ల హాజరు నమోదు చేస్తున్నారని అటువంటి విధానాన్ని విడనాడాలని సూచించారు. మనబడి, నాడు-నేడు, మధ్యాహ్న భోజన పథకం అమలు, పాఠ్య ప్రణాళికల అమలుపై మండల విద్యా శాఖాధికారులకు అవగాహన ఉండాలని చెప్పారు. చైల్డ్ ఇన్ఫో వెబ్సైట్ పై ఎం.ఇ.ఓలకు అవగాహన ఉండాలన్నారు. విద్యాశాఖాధికారులు అంకితభావంతో పని చేస్తారని భావిస్తున్నామని అన్నారు. విద్యార్థుల హాజరుపై జిల్లా విద్యాశాఖాధికారులు సమీక్షించాలని సూచించారు. ఎం.ఓ డబ్ల్యూ.ఓలు సమన్వయంతో పనిచేసి పాఠశాలను సందర్శించి సమీక్షించాలని చెప్పారు. 10వ తరగతి పాసైన విద్యార్థులు ఎంత మంది కళాశాలలు, ఐటిఐ చేరారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఐటిఐ పాసైన విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని చెప్పారు. పాఠశాలల్లో బినామీ ఉపాధ్యాయులుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అంకిత భావంతో చదువు చెప్పండి.

ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ సౌరభ్ గౌర్ మాట్లాడుతూ అంకితభావంతో చదువులు చెప్పాలని ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ సౌరభ్ గౌరవ్ పేర్కొన్నారు. జిల్లాలోని 20 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 13,227 మంది విద్యార్థులు ఇంటర్ విద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను గెస్ట్ ఫ్యాకల్టీ విధానంలో భర్తీ చేస్తామని చెప్పారు. 10 వతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల జూనియర్ కళాశాలలో ప్రవేశం కల్పించాలని స్పష్టం చేసారు.

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ 1.66 లక్షల మంది విద్యార్థులకు జె వి కె కిట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. 21 వేల మంది విద్యార్థులను కొత్తగా పాఠశాలలో చేర్పించారని అన్నారు. 10 నుండి 15 వేల జె. వి.కె. కిట్లు అవసరం ఉంటుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని స్పందనలో ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. ఈ సమావేశంలో రంపచోడవరం ఐటిడిఏ పి ఓ సూరజ్ గనోరే, డి జ ఓ సలీంభాషా, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండల రావు, రీజనల్ జాయింట్ డైరెక్టర్ జ్యోతి కుమారి, జిల్లా లోని ఎం ఇ ఓలు జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, కెజిబివి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776